

16లో

ధాన్యం కొనుగోళ్లలో

## మరింత వేగం పెంచాలి..

అపరెల్ పార్క్ గోదాముల్లో అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 1, జూన్ 2026 | 16 పేజీలు




## ఆర్టీసీ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

2లో

- పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం
- గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మెరుగుపరిచే దిశగా చర్యలు
- ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు
- ఆర్టీసీ కార్మికులకు అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహిస్తాం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు.

## కోఆప్షన్ ఎన్నికలు జరిగేనా?



రామగుండం కార్పొరేషన్‌లో నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభన

ఐదు స్థానాలకు భారీ పోటీ..

కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలే అడ్డంకా?

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ (ఆర్ఎంసీ)లో నూతన పాలకవర్గం ఏర్పడి నెలలు గడుస్తున్నా, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మాత్రం ఇంకా ముందుకు సాగడం లేదు. సాధారణ ఎన్నికలు పూర్తై మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగి పాలన ప్రారంభమైన ప్పటికీ, కోఆప్షన్ సభ్యుల ఎంపిక విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మున్సిపల్ అధికారులు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న అంతర్గత విభేదాలు, రాజకీయ సమీకరణాలు, ఆశావహుల ఒత్తిళ్ల కారణంగా ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీంతో నగర రాజకీయాల్లో ఇప్పుడు ప్రధాన చర్చగా"కోఆప్షన్ ఎన్నికలు అసలు జరిగేనా?" అనే ప్రశ్న మారింది.

2లో



## అమ్మ బైలెల్లినాదో..

### ఎల్లవ్వ తల్లి బైలెల్లినాదో...

-అంబరానంటిన ఎల్లమ్మ తల్లి బోనాలు..

- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్

16లో

### ధాన్యం కొనుగోళ్లలో

# మరింత వేగం పెంచాలి..

## అపరెల్ పార్క్, గోదాముల్లో అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, అంశాలపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరెల్ పార్క్ లో ఆదివారం పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, కార్మిక శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అపరెల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ ను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు. కొనుగోళ్ల తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సహకార శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

# కోఆప్షన్ ఎన్నికలు జరిగేనా?

### రామగుండం కార్పొరేషన్‌లో నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

### ఐదు స్థానాలకు భారీ పోటీ..

### కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలే అడ్డంకా?

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగరపాలక సంస్థ (ఆర్ఎంసీ)లో నూతన పాలకవర్గం ఏర్పడి నెలలు గడుస్తున్నా, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మాత్రం ఇంకా ముందుకు సాగడం లేదు. సాధారణ ఎన్నికలు పూర్తై మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగి పాలన ప్రారంభమైనప్పటికీ, కోఆప్షన్ సభ్యుల ఎంపిక విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ అధికారులు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న అంతర్గత విభేదాలు, రాజకీయ సమీకరణాలు, ఆశావహుల ఒత్తిళ్ల కారణంగా ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీంతో నగర రాజకీయాల్లో ఇప్పుడు ప్రధాన చర్చగా "కోఆప్షన్ ఎన్నికలు అసలు జరిగేనా?" అనే ప్రశ్న మారింది.

### పదవులు తగ్గడంతో మొదలైన సమస్య

గతంలో మున్సిపల్ చట్ట సవరణల నేపథ్యంలో కోఆప్షన్ సభ్యుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న ప్రచారం జరిగింది. దీంతో పార్టీ కోసం పనిచేసిన పలువురు నాయకులు, సామాజిక వర్గాల ప్రతినిధులు, మైనారిటీ నేతలు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం రామగుండం కార్పొరేషన్‌కు కేవలం ఐదు కోఆప్షన్ స్థానాలకే పరిమితి విధించబడింది. ఆశావహుల సంఖ్య పదుల సంఖ్యలో ఉండగా, అందుబాటులో ఉన్న స్థానాలు ఐదే కావడంతో పోటీ తీవ్రరూపం దాల్చింది.

### కాంగ్రెస్‌లో పెరిగిన ఒత్తిడి

రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అధిక సంఖ్యలో డివిజన్లను కైవసం చేసుకుని కార్పొరేషన్‌పై పూర్తి ఆధిపత్యం సాధించింది. అయితే అదే విజయం ఇప్పుడు పార్టీకే తలనొప్పిగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, టికెట్ దక్కకపోయినా పార్టీకి అండగా నిలిచిన నేతలు, మైనారిటీ వర్గాల ప్రతినిధులు, యువ నాయకులు అందరూ కోఆప్షన్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరిని ఎంపిక చేయాలి? ఎవరిని పక్కన పెట్టాలి? అన్న అంశం స్థానిక నాయకత్వానికి సవాల్‌గా మారింది.

### ఎమ్మెల్యే, మేయర్‌కు చిక్కుముడి

కోఆప్షన్ సభ్యుల ఎంపిక బాధ్యత ప్రధానంగా అధికార పార్టీ నాయకత్వంపైనే ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేషన్ నాయకత్వంపై తీవ్ర ఒత్తిడి పెరిగినట్లు తెలుస్తోంది. ఒక వర్గానికి ప్రాధాన్యం ఇస్తే మరో వర్గం అసంతృప్తికి గురయ్యే పరిస్థితి నెలకొంది. రాబోయే రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్త పడుతున్న నాయకత్వం ఇప్పటివరకు తుది నిర్ణయం తీసుకోలేకపోయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### మైనారిటీ స్థానాలపై ఉత్కంఠ

కోఆప్షన్ ఎన్నికల్లో మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం కీలక అంశంగా మారింది. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం, గోదావరిఖనిలో మైనారిటీ నాయకులు పార్టీ విజయానికి తమ వంతు కృషి చేశామని, తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే మైనారిటీ కోటాలో ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరకపోవడం ఆలస్యానికి మరో కారణంగా కనిపిస్తోంది.

### పరిపాలనపై ప్రభావం

కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఆలస్యం కావడం వల్ల నగరపాలక సంస్థలో కొన్ని కీలక నిర్ణయాలు కూడా జాప్యానికి గురవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ స్థాయి కమిటీల ఏర్పాటు, పాలనాపరమైన నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో కోఆప్షన్ సభ్యుల పాత్ర కూడా కీలకంగా ఉంటుంది. పూర్తిస్థాయి కౌన్సిల్ నిర్మాణం లేకపోవడం వల్ల కార్పొరేషన్ కార్యకలాపాలపై ప్రభావం పడుతోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

### ఎన్నికలు ఎప్పుడు?

కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్‌లో పూర్తి మెజారిటీ ఉండటంతో ఎన్నికల ఫలితంపై ఎలాంటి సందేహం లేదు. పార్టీ ఒకసారి అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తే ప్రత్యేక సమావేశం నిర్వహించి ఐదుగురు కోఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉంది. అయితే అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ప్రతిష్ఠంభన ఎప్పుడు తొలగుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకుని తుది జాబితాను ప్రకటిస్తుందా? లేక స్థానిక స్థాయిలోనే ఏకాభిప్రాయం కుదురుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం రామగుండం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సవాల్ ఒక్కటే... కోఆప్షన్ ఎన్నికలు త్వరలో జరుగుతాయా? లేక మరికొంతకాలం వాయిదాల పరంపర కొనసాగుతుందా?



# ఆర్టీసీ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం

### గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు

### ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు

### ఆర్టీసీ కార్మికులకు అన్ని సమస్యలను పరిష్కరిస్తాం

### ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహిస్తాం

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### పెద్దపల్లి బస్ డిపో ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని పరిశీలించిన మంత్రులు, విప్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావుతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ భారీగా పెరిగిందని ఆయన వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో 5 గురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగిళ్ల మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు, కౌన్సిలర్స్ కొమ్ము సుధాకర్, మొలుగూరి కమల్, మంథని నర్సింగ్, నదీమ్, శ్రీకాంత్, తూముల సుభాష్, సయ్యద్ మస్రత్, ఎస్.కె ఫయాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేందయ్యా...! శివయ్యా..!!

### భక్తుల ఇక్కట్లు...! ఖాళీగా వీఐపీ కుర్చీలు..

### మెట్లపైనే సామాన్యుల తిప్పలు...

**కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగే నవరత్న మాల హారతి వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, ఆలయ పరిసరాల్లో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంటల తరబడి వేచి ఉన్న సామాన్య భక్తులకు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో, వారు చేసేదేమీ లేక ఘాట్ మెట్లపైనే కూర్చోవలసి వచ్చింది. మరోవైపు, ప్రముఖుల కోసం కేటాయించిన వీఐపీ గ్యాలరీలోని కుర్చీలు చాలా వరకు ఖాళీగా దర్శనమిచ్చాయి. మెట్లపై కూర్చోలేక ఇబ్బంది పడుతున్న వృద్ధులు, మహిళలు ఆ ఖాళీ కుర్చీల్లో కూర్చునేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడ భద్రతగా ఉన్న పోలీసులు భక్తులను లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు. వీఐపీలు రాకపోయినా, కుర్చీలు ఖాళీగా ఉన్నా సామాన్యులను అనుమతించబోమంటూ పోలీసులు కఠినంగా వ్యవహరించడంపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవుడి దర్శనం, హారతి వేడుక అందరికీ సమానమే అయినప్పుడు.. ఖాళీగా ఉన్న కుర్చీల్లో కూడా కూర్చోనివ్వకుండా మెట్లపై కూర్చోబెట్టడం ఎంతవరకు న్యాయం..? అని పలువురు భక్తులు ఆలయ అధికారులు, పోలీసుల తీరుపై మండిపడుతున్నారు.

### గోదావరి హారతి వీక్షించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు...

**కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాత వార్త :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం సాయంత్రం గోదావరి నదీ తీరంలో వైభవంగా నిర్వహించిన గోదావరి హారతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీక్షించారు. వారితో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఏఐసీసీ సభ్యుడు రుద్రరాజు, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ , కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితర అధికారులు హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించిన గోదావరి హారతి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. గోదావరి తీరాన దీపాల వెలుగులతో అలంకరించిన ఘాట్లు, హారతి సందర్భంగా నెలకొన్న భక్తిమయ వాతావరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మంత్రులు పుష్కరాల ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు.



# మెగా ఆత్మీయ సమ్మేళనంలో స్నేహితులతో ప్రభుత్వ విప్

ఓదెల ప్రభాతవార్త:





పొత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1975 నుండి 2005 వరకు చదివిన 30 సంవత్సరాల బ్యాచ్‌ల మెగా ఆత్మీయ సమ్మేళనం ఘనంగాఓదెల మండలం పొత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 1975 నుండి 2005వ విద్యాసంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల మెగా ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఇన్ని సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై 30 సంవత్సరాల బ్యాచులు కలుసుకున్న సహపాఠులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వేలాది విద్యార్థులకు విద్య నేర్పిన గొప్ప పాఠశాల పొత్కపల్లి అని అన్నారు పాఠశాల రోజుల అనుభవాలు, గురువుల బోధన, ఆటలు, స్నేహ బంధాలు గురించి చర్చించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారికి మెమొంటో అందజేసి కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించేందుకు ముందుకు రావాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సమ్మేళనం పాత స్నేహాలను మళ్లీ వెలిగించి, బంధాలను మరింత బలపరిచింది అన్నారు అదేవిధంగా ఈ మెగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహణకు సహకరించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ నేను ఈ పాఠశాలలో 1980 81 లో విద్యను అభ్యసించానని ఆనాడు పాఠశాలలో తోటి విద్యార్థులతో వాలీబాల్ ఎక్కువగా ఆడే వాడినని అన్నారు తోటి స్నేహితులు కోరిన మేరకు పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తానని ప్రస్తుత సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచాలని అలా పెంచినట్లయితే కాలేజీ కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు అనంతరం స్నేహితులను ఆప్యాయంగా పలకరించి ఉత్సాహంగా గడిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులుగా తౌటమ్ సుగుణయ, తౌటం రవీందర్, జాయద్ భాయ్, సిరిసేటి మల్లేశం, వెలుగుని వెంకటేశం, దండ జనార్దన్ రెడ్డి, పుల్లూరు శివన్న, ఇట్టం శ్రీనివాస్, రౌతు కవిశ్వర్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి, ఒక్క నిర్వాహకులుగా ఉండి 400 మంది విద్యార్థులతో 30 బ్యాచ్లతో ఘనంగా పొత్కపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో బోధించిన గురువులు, కార్యక్రమ నిర్వాహకులు, తోటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో విద్యుత్ తీగలను తాకిన టిప్పర్

దగ్ధమైన లారీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో ఘోర ప్రమా దం తప్పింది. రంగాపూర్‌కు చెందిన ప్రభాకర్‌కు చెందిన విబిఎస్ ఇటుక బట్టీ వద్ద మట్టిని అన్ లోడ్ చేస్తుం డగా, టిప్పర్ లారీ పైనుంచి వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగలను తాకింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి లారీ పూర్తిగా కాలిపోయింది. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో డ్రైవర్ తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. బట్టీలకు మట్టి తరలింపులో చోటుచేసుకున్న నిర్లక్ష్యం భారీ ప్రమాదానికి దారి తీసిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై దాడి

-8 మంది జూదరుల అరెస్ట్



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**కరీంనగర్ రూరల్ మండలం తీగల గుట్టపల్లి లోని సరస్వతి నగర్ శివారులో పేకాట శిబిరం పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 8 మంది వ్యక్తులు మూడు ముక్కల పేకాట ఆడుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 53 వేల రూపాయలను స్వాధీనపరచుకొన్నారు. పట్టుబడినవారిలో తన్నీరు శ్రీను, ఒర్సు సందీప్, తన్నీరు శేషయ్య, పొట్లపాటి అబ్రహం, వల్లెపు రవి, కుంచాల నాగేంద్రబాబు, వల్లెపు పుల్లరాజు, వెంకటరావులు ఉన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు వినతి

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నెలకొన్న పలు సమస్యలనుపరిష్కరించాలని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆదివారం రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా గ్రామ బస్టాండ్ తొలగించబడిందని, దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల ప్రమాదవశాత్తు గ్రామ పరిసర ప్రాంతాల్లో సుమారు 500 ఈత, తాటి చెట్లు అగ్నికి ఆహుతి కావడంతో గీత కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. బాధిత కార్మికులకు తగిన నష్టపరిహారం అందజేయడంతో పాటు, హరితహారం కార్యక్రమంలో భాగంగా కొత్త మొక్కలను నాటేలా చర్యలు చేపట్టాలనిమంత్రులను కోరారు. అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ ద్వారా కల్వచర్ల - కమాన్‌పూర్ - జూలపల్లి - సెంటనరీ కాలనీ మార్గంలో సర్వ్యూట్ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లుసర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు.

## వడదెబ్బతో యువరైతు మృతి

బయ్యారం, ప్రభాతవార్త, మే 31.

బయ్యారం మండలంలోని బాలాజీ పేట పంచాయతీ పరిధిలో వడదెబ్బతో యువరైతు కొత్త చంద్రశేఖర్ (27) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు శనివారం మధ్యాహ్నం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి పొలంలో పంట వ్యర్థాలను తొలగించి సాయంత్రం ఇంటికి వచ్చి స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరస్తుండగా మార్గమధ్యలో చంద్రశేఖర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం బాలాజీపేటలో మృతుడికి దహన సంస్కారాలు

# నేరాలు-దారుణాలు

## కాలిపోయిన వరి ధాన్యం బస్తాలు!!

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అబ్బాపూర్‌లో ఘోర ప్రమాదం

ఆరుగాలం కష్టం అగ్నికి ఆహుతి!

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో కనకం శంకరయ్య కు చెందిన ధాన్యం బస్తాలు సుమారుగా 130 వరకు కాలిపోయాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సుమారు 130 బస్తాల ధాన్యం కళ్లముందే బూడిదైపోయింది. చేతికొచ్చిన పంట అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో పెదపల్లి జిల్లా జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆరుగాలం కష్టం కాస్తా అగ్నిపాలవడంతో సదరు రైతు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. కరెంట్ వైర్ల ఘర్షణే కారణం కళ్లముందే బుగ్గిపాలైన పంట స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం అబ్బాపూర్ గ్రామ శివారులోని రైతు వేదిక సమీపంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పొలంలో ఆదివారం రోజున ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు ఒకదానికొకటి తాకడంతో (షార్ట్ సర్క్యూట్) ఒక్కసారిగా నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ నిప్పురవ్వలు కాస్తా క్షణాల వ్యవధిలో పొలమంతా వ్యాపించాయి. చేతికొచ్చిన వడ్ల బస్తాలు సుమారు 130 బస్తాలు మంటలు పూర్తిగా చుట్టుముట్టాయి. మంటలను గమనించిన పక్కపొలాల రైతులు, గ్రామస్తులు వెంటనే పరుగులు తీసి, నీళ్లు చల్లుతూ మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కానీ, అప్పటికే వరి ధాన్యం బస్తాలు కాలిపోయాయి. ఎంతో ఆశతో కల్లానికి తెచ్చుకున్న పంట ఇలా కళ్లముందే బుగ్గిపాలవడంతో బాధిత రైతు గుండె పగిలి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహం గ్రామాల్లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న కరెంట్ వైర్లను సరిచేయాలని ఎన్నిసార్లు వేడుకున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈరోజు తమకు ఈ గతి పట్టిందని స్థానిక రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఉద్యోగం రాలేదని మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెగడపల్లి లో జరిగింది. స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి సాయిరాం అనే యువకుడు గత రెండు సంవత్సరాల క్రితం బిటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపానికి గురై గత రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డాడు కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం సాయి రామ్ ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే విజయ రమణారావు వ్యవసాయమార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్య గౌడ్ నూనెటి సంపత్ మాజీ జెడ్పిటిసిలు వంగల తిరుపతి రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు

## వడదెబ్బతో వ్యక్తి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన విషాదాన్ని కలిగించి చింది. గ్రామానికి చెందిన ఐలవేణి పోచయ్య (55) శుక్రవారం ఉదయం బాస వేణి గంగాధర్‌కు చెందిన వ్యవసాయ భూమిలో గడ్డి కట్టలు మోయడానికి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం తీవ్ర నీరసం, కళ్ళ తిరగడం వంటి లక్షణాలతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది కలగడంతో కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ ఆది వారం పోచయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య నరసవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి వెల్లడించారు. కూలి పనులు చేసుకుని జీవించే ఈ కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం బాధాకరమని, ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు కోరారు.

కోరుట్ల వార్త

# తైక్వాండో బ్లాక్ బెల్టర్స్ కి సౌత్ కొరియన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

## కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కోరుట్ల ఆధ్వర్యంలో ఆదివారం ప్రకాశం రోడ్డులోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో సుమారు 80 మంది తైక్వాండో ప్లేయర్స్‌కు కలర్ బెల్ట్ అప్‌గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి. సంతోష్ కుమార్ మాస్టర్ ముఖ్య పరీక్షాధికారిగా హాజరై విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ పరీక్ష నిర్వహించారు. పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు కలర్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కథలాపూర్ మండల ఎంఈఓ లోకిని శ్రీనివాస్, రాష్ట్ర ట్రెజరర్ జి. సంతోష్ కుమార్‌తో కలిసి బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు సౌత్ కొరియా నుండి వచ్చిన అంతర్జాతీయ సర్టిఫికెట్లను అందజేశారు. జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు కోల



గంగారావు మాట్లాడుతూ క్రీడాకారుల ఆరోగ్యం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంలో తైక్వాండో పాత్ర ఎంతో కీలకమని వివరించారు. మాస్టర్ తైక్వాండో క్లబ్ అధినేత, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, తైక్వాండో గ్రాడ్యుయేట్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేష్ మాట్లాడుతూ, కోరుట్ల పట్టణంలో గత 12 సంవత్సరాలుగా మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమిని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 5,000 మంది విద్యార్థులకు తైక్వాండో శిక్షణ అందించామని, ప్రస్తుతం కూడా ప్రతిరోజూ 50 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బ్లాక్ బెల్ట్ స్థాయికి తీసుకెళ్లి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత గౌరవప్రదమైన తైక్వాండో మదర్‌ల్యాండ్ సౌత్ కొరియా సర్టిఫికెట్లను అందించడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. 14 మంది బ్లాక్ బెల్ట్ విద్యార్థులకు సౌత్ కొరియన్ సర్టిఫికెట్లు అందించడం విశేషమని, భవిష్యత్తులో మరింత కఠినమైన, నాణ్యమైన శిక్షణ ద్వారా ఇంకా ఎక్కువ మంది విద్యార్థులను బ్లాక్ బెల్ట్ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాస్, రాహుల్, అమిత్య, నావనంది జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ సర్టిఫికెట్ల పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని జీజీఆర్ గార్డెన్స్‌లో మే 31న ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ – కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్, గ్రేడింగ్ సర్టిఫికేట్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ గ్రేడింగ్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణులైన 50 మంది విద్యార్థులకు బెల్టులు, గ్రేడింగ్ సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ కరాటే మాస్టర్ కె. వసంత్ కుమార్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన కరాటే నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ధైర్యసాహసాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నేటి సమాజంలో విద్యతో పాటు స్వీయ రక్షణ నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కరాటేలో తదుపరి స్థాయికి చేరుకున్న విద్యార్థులను అభినందించిన ఆయన, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి కోరుట్లకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ కరాటే మాస్టర్ వసంత్ కుమార్ మాట్లాడుతూ కరాటే శిక్షణ కేవలం ఆత్మరక్షణకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, మానసిక దృఢత్వం, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కరాటే మాస్టర్ శ్రీ అల్లె రమేష్ గత 25 సంవత్సరాలుగా కోరుట్ల మరియు పరిసర ప్రాంతాల్లో కరాటే శిక్షణ అందిస్తూ క్రీడాభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డ్ కౌన్సిలర్ జాల మాధవివినోద్, కిరణ్, అల్లె సురేష్, దురుశెట్టి రాజేష్, కయ్యం, గడ్డం మధు, జూనియర్, సీనియర్ బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా గరుడ సేవ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గరుడ సేవ కార్యక్రమం అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రత్యేక పుష్పాలంకరణతో మహిళలు మంగళహారతులతో గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రం ఆలయ కమిటీ చైర్మన్, నిర్వాహకులు ఎతిరాజం నరసయ్య, శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆండాల్ గోష్టి బృందం భక్తులు, మహిళలు పాల్గొన్నారు

# చొప్పదండి లో గాలి భీభత్సం విరిగిపడిన చెట్లు

## లేచిపోయిన రేకులు

**చొప్పదండి,ప్రభాతవార్త:**



చొప్పదండి మండలం లో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గాలి భీభత్సం గా వీయడం తో పాలు గ్రామాల్లో చెట్లు విరిగి ఇల్లమీద పడిపోయాయి. పలు ఇళ్ల కు సంబంధించిన రేకులు లేచిపోయి. రుక్మాపూర్ లో గాలి బీభత్సానికి పాలు చెట్లు ఇళ్లపై విరిగి పడ్డాయి. మరో ప్రక్క పలు ఇళ్ల రేకులు లేచిపోయి నిరాశ్రయులయ్యారు.

# ఆర్థిక సహాయం అందజేత

**గంగాధర,ప్రభాత వార్త :**



మండలంలోని గంగాధర గ్రామానికి చెందిన తాళ్ల రోహిణి ఇటీవల అనారోగ్యంతో క్యాన్సర్ బారిన పడి చనిపోవడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన వీరి కుటుంబం ఆర్థిక స్తోమత లేక గ్రామస్తులు సామాజికవేత్త తుడి లచ్చన్నకు విషయం తెలుపగానే మానవతా హృదయంతో స్పందించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టిఎల్ యువసేన సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల సందడి

## శ్రీ స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**మల్యాల/ ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంకు ఆదివారం వేలాదిమంది భక్తుల రాకతో సందడిగా మారింది, శ్రీ స్వామి వారి దర్శనానికి ఉదయం నుండే వేల సంఖ్యలో కొండపైకి వాహనాల్లో భక్తులు చేరుకోవడం తో బొజ్జబోతన్న మార్గంలో రోడ్డు కిరువైపులా వాహనాలు కిలోమీటర్ దూరం నిలిచిపోయాయి, ఘాట్ రోడ్డు మార్గం కూడా రద్దీగా మారి పై జంక్షన్ వద్ద ఇటు భక్తులు అటు వాహనాల రద్దీ నెలకొంది, కాగా, ఆలయ ఈవో అంజన రెడ్డి ఆలయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు, కాగా, విపరీతమైన వాహనాలు కొండపైన నిలిచిపోవడంతో వాటిని క్రమబద్ధించేందుకు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది చర్యలు తీసుకున్నారు, ఏఈఓ హరిహరనాథ్ సూపరెంట్ లో చంద్రశేఖర్ సునీల్ టెంపరేచర్ శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లలో పాల్గొన్నారు,

# బాసర ట్రిపుల్ ఐ టి కి 8మంది విద్యార్థులు ఎంపిక

**రామడుగు, ప్రభాతవార్త :**



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి, ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐ టి లో 8 సీట్లు సాధించారని మండల విద్యాధికారి రంగనాథ్ శర్మ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, టీజీ మోడల్ స్కూల్‌లకు చెందిన మొత్తం 8 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటి బాసరలో ప్రవే శానికి ఎంపికయ్యారన్నారు. జడ్పీహెచ్ఎస్ రుద్రారం నుండి వేముల శ్రీ చరణ్, పల్లి ప్రణయ, రంగు సుస్మిత,నిట్టు సిద్దు ,చిలుముల అవంతిక,జడ్పీహెచ్ఎస్ రామడుగు నుండి మొగుళ్ళ పూజ,టీజీ మోడల్ స్కూల్ నుండి కడారి శైలజ. చిలుముల అశ్విత,లు ఎంపికయ్యారన్నారు .ఈ విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందిస్తున్నామన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రౌట్ల స్రవంతి, ఉప సర్పంచ్ అరుణ్ రావు , వార్డు మెంబర్స్, మాజీ సర్పంచ్ రాజేశం గౌడ్, విగ్రహ కమిటీ మెంబర్స్ సురేష్, గంగ మల్లయ్య, గంగారాం, శ్రీవిద్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శంకర్, పరమేష్, శ్రీనివాస్, రావు, భాస్కర్ రావు, లక్ష్మణ్, అనిల్ గౌడ్, వెంకటేష్, రవి, ఆనంద్, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# లోటుపాట్లు లేకుండా సీఎం పర్యటనకు ఏర్పాట్లు

**- కలెక్టర్ కె.హరిత**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31, ప్రభాతవార్త :**

జూన్ 1న జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, యువరాజ్ మార్మాట్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిఆర్ఓ దాసరి వేణు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీలోని కొత్తగుడ గ్రామంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం గిరిజనులతో, గ్రామ పటేల్ లతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని వివరించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, అంబులెన్స్ అందుబాటులో



ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, బహిరంగ సభ వద్ద ఆర్అండ్ బి శాఖ అధికారులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సంబంధిత శాఖల సమన్వయంతో సీఎం పర్యటన ను విజయవంతం చేయాలని ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభానికి ఏర్పాట్లు సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, మే 31, ప్రభాతవార్త:**



సిర్పూర్ కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతోంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తరి గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను సమీక్షిస్తూ, కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతారని భావించి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే మార్గాల్లో రహదారులను శుభ్రపరచి సక్రమంగా నిర్వహించాలని, అలాగే వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, విద్యుత్ సరఫరా వంటి పనులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ఇళ్లు అందించడం ప్రభుత్వ సంకల్పమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత విశ్వాసం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ సభను ఘనంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా కలెక్టర్ హరిత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటను విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**కెరిమెరి మే 31 ప్రభాతవార్త:**

జూన్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతర్ చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు మంచిర్యాల ఎమ్మెల్యే కెరమెరి మండలంలోని కొత్తగూడ, గ్రామాలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని



శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పార్టీ నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ జాన్ బాబుకు ఘన వీడ్కోలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ పట్టణంలోని సిఎస్ఐ (చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) చర్చిలో బదిలీపై వెళ్తున్న పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ ఈసంపల్లి జాన్ బాబు దంపతులకు ఆదివారం ఘనంగా వీడ్కోలు సమావేశం, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలతో కూడిన సిఎస్ఐ డయాసిస్ పరిధిలో ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి గురువుల బదిలీలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా హుజూరాబాద్ సిఎస్ఐ చర్చి పాస్టరేట్ చైర్మన్‌గా సేవలందించిన రెవరెండ్ జాన్ బాబు.. వరంగల్‌లోని దేశాయిపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ సిఎస్ఐ సంఘస్తుల ఆధ్వర్యంలో రెవరెండ్ జాన్ బాబు, విజయమ్మ దంపతులను ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువుగా ఆయన చేసిన ఆధ్యాత్మిక సేవలను ఈ సందర్భంగా సంఘస్తులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ సెక్రటరీ సొల్లు బాబు, కమిటీ సభ్యులు, సంఘస్తులు గూడెపు రవీందర్, సొల్లు మహేందర్, బి. కనకలక్ష్మి, వై. పుష్పలత, జి. సురేఖ, బూర్ల కాంతమ్మ, కె. సంపత్, ఏ. నీలమ్మ, ఏలియా, ఏ. రాజయ్య, ఇ. బంగారి, ఆకునూరి సిద్ధు, అర్చన, కడారి శంకర్, కె. రాజేశ్వరి, కె. సబిత, ఏ. శారద, కె. సుకన్య, ఎం. సుధాకర్, ముద్దమల్ల భాస్కర్, సొల్లు రమేష్‌లతో పాటు పలువురు పెద్దలు, పిల్లలు విశేషంగా పాల్గొన్నారు.



## డిజిటల్ హెల్త్ కార్డుల గురించి పెన్షనర్లు ఆందోళన చెందవద్దు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య చికిత్స అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి ఒక ప్రత్యేకమైన ట్రస్ట్ ఏర్పాటు చేసి డిజిటల్ హెల్త్ కార్డులను అందించనున్నారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రత్యేక ట్రస్ట్‌ను ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ పేరిట ఏర్పాటు చేసి దీని ద్వారా డిజిటల్ కార్డులు అందించి నగదు రహిత వైద్య చికిత్సలు అందించనున్నారని అయన పేర్కొన్నారు. ఈ పథకంను జూన్ 2 న ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు. పెన్షనర్లు ఎలాంటి ప్రొఫార్మాలు నింపాల్సిన అవసరం లేదని, దీనికి ఎలాంటి కాలపరిమితి లేదని, పెన్షనర్లు ఎలాంటి ఆందోళన పడవద్దని, ఇటీవల రిటైర్డ్ అయినవారు తమ హెల్త్ కార్డులను ప్రస్తుత పద్ధతి లోనే పొందవచ్చని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఎం. డి. యాకూబ్, ఆర్గానైజింగ్ కార్యదర్శులు కే. సత్యనారాయణ, బొబ్బటి కరుణ, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బె శం, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన స్వీపర్ ఎల్లయ్యకు సన్మానం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వీపర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సామల ఎల్లయ్యను ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వి. అనూష మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఎల్లయ్య గారు ప్రశాంతమైన జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కే. శ్రీనివాసాచార్యులు, కే. రజనీకాంత్ చార్యులు, మనోజ్ కుమార్ చార్యులు, జూనియర్ అసిస్టెంట్లు కే. కమలాకర్, జి. రవి, సిబ్బంది ఎం. మహేందర్, ఎస్. రమేష్, జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తి బిజెపియే

**-గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి**

**నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయశక్తి బీజేపీయేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కక్కెర్ల సురేష్‌తో పాటు కొత్తపెల్లి మధుకర్, శీలం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగొట్టు దర్మేందర్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీకూడా పూర్తి స్థాయిలో అమలు చెయ్యకుండా మోసం చేశాయన్నారు. నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, సింగిరెడ్డి యాదగిరి, మండల నాయకులు వల్లే పర్వాతలు, కక్కెర్ల సమయ్య, బత్తిని మల్లికార్జున్, ములుక రాజేష్, మార్తా రవీందర్, సుమన్ పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ చీరల పంపిణీలో

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైస్‌ఉద్దీన్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మహిళల** సంక్షేమం అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైస్‌ఉద్దీన్ పేర్కొన్నారు ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు స్థానిక కౌన్సిలర్ తో పాటు కో ఆప్షన్ సభ్యులతో కలిసి ఆయన చీరలను పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసుద్దీన్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన చీరలు నాసిరకంగా ఉండేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు నాణ్యమైన చీరలను అందజేస్తోందని తెలిపారు. అంతేకాకుండా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను మంజూరు చేస్తూ వారి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ కోయల్కార్ స్రవంతిలింగేశ్వర్, కోఆప్షన్ సభ్యురాలు షాద్మా, గజం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్ స్థానిక మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈత వనాల పరిరక్షణకు బోర్ వెల్స్ మంజూరు

### కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని మెట్ల చిట్టాపూర్,పెద్దాపూర్ గ్రామాల్లో ఈత వనాల పునరుద్దరణ కు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ రూ. 4లక్షలు నిధులు మంజూరు చేసినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల కారణంగా ఈత వనాలు భారీగా దగ్ధమవగా..ఈత వనాల పునరుద్ధరణకు,భవిష్యత్తులో అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ని శనివారం కలిసి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు.తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ మెట్ల చిట్టాపూర్,పెద్దాపూర్ గ్రామాల ఈత వనాల్లో బోరువెల్ పంప్‌సెట్లు ఏర్పాటు చేసేందుకు గ్రామానికి రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు పట్ల జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంబంధిత గ్రామాల గౌడ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.తమ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కార మార్గం చూపినందుకు హర్షం వ్యక్తం చేసారు. ఈనిర్ణయం వల్ల ఈత వనాల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో అగ్నిప్రమాదాల సమయంలో తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో జాప్యంపై ఆందోళనలు చేస్తాం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికేల నవీన్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు అందాల్సిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు దొనికెల నవీన్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయం కోసం పలువురు లబ్ధిదారులు నెలల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను వెంటనే పంపిణీ చేసి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని కోరారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా రెండు మూడు రోజుల్లోగా చెక్కుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధర్మపురి వేణుగోపాల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్ కృష్ణమూర్తి పాసికంటి శీను పాల్గొన్నారు

# బీఎస్పీ నాయకులు సమిష్టిగా పని చేయాలి

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** బీఎస్పీ పార్టీ నిర్మాణం కోసం నాయకులు సమిష్టిగా పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సమావ్నేశ ఆదివారం జమ్మికుంట పట్టణంలో హుజురాబాద్ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు మంద సమ్మయ్య అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) సెక్టార్ కమిటీలు,బూత్ కమిటీల నిర్మాణం కోసం నాయకులందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో గ్రామ గ్రామాన గడపగడపకు బీఎస్పీని పరిచయం చేసి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ లు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వేల్పుల మల్లేష్, మారముల్ల సాంబయ్య,రాచపల్లి రమేష్,గరిగే చంద్రయ్య, రామ్ శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాస్,బిసి నాయకులు మామిండ్ల మల్లయ్య,దాసరపు ప్రవీణ్, అంబాల అంజి,కోరి రంజిత్,మడిపల్లి చక్రపాణి, హుజురాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా/మీడియా ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.



# నాయిని చెరువు పనుల కోసం ఎస్ఈ ని కలిసిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**



జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు పరిసర ప్రాంత డ్రైన్ నిర్మాణం కోసం ఇరిగేషన్ ఎస్ఈ రాజ్ కుమార్ ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో రానున్న వర్షాకాలంలో వరద నీరు నాయిని చెరువుకి వెళ్లకుండా నాయిని చెరువు నుండి వచ్చే మత్తడి నీరు వరదనీరు కాలువలోకి వెళ్లకుండా ప్రస్తుతం నాయిని చెరువు వద్ద జరుగుతున్న పనులను కలుపుకొని డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించి ఎస్ఈ కి సిఫారసు చేయగా ఎస్ఈ రాజ్ కుమార్ ని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏఈ వికాస్ లతో కలిసి పనుల గూర్చి చర్చించారు. వారు దానికి సానుకూలంగా స్పందిస్తూ డ్రైన్ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారని అన్నారు.

# మెట్‌పల్లి వార్త



# మురళీకృష్ణ దేవాలయంలో పౌర్ణమి అన్నప్రసాద వితరణ

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ (భోజనాల) కార్యక్రమాన్ని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ, దేవాలయాల్లో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని, భక్తుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి అన్నప్రసాద సేవా సమితి నూతన కమిటీ నియామకం

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన పౌర్ణమి అన్నప్రసాద కార్యక్రమం సందర్భంగా పౌర్ణమి అన్నప్రసాద సేవా సమితి నూతన కమిటీని సమితి వ్యవస్థాపకుడు, గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆదివారం ప్రకటించారు. సమితి అధ్యక్షుడిగా గుండాల రాజేందర్ (కృష్ణ ఆప్టికల్), ప్రధాన కార్యదర్శిగా సముద్రాల భానుమూర్తి (దేవాలయ అర్చకులు), కోశాధికారిగా దేవరశెట్టి రవీందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పౌర్ణమి అన్నప్రసాద సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, దేవాలయ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సూచించారు.

# మహాసభను విజయవంతం చేయాలి

**చిట్యాల, మే 31, ప్రభాతవార్త** టియుడబ్ల్యూజే (ఐజేయు) నలగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న పిలుపునిచ్చారు. నకరికల్ పట్టణంలో జూన్ మూడవ తేదీన మహాసభ జరుగుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడంలో టియుడబ్ల్యుజె ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో నీ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను ఇప్పిచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు మెండే వెంకన్న, కార్యదర్శి పోకల కరుణాకర్, మిర్యాల ప్రకాష్, సురేపల్లి సూర్యనారాయణ, జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న, చికిలంమెట్ల మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త

## రోడ్డును అనుకొని పురాతన బావి

**ప్రమాదపు అంచున ప్రయాణం అదుపుతప్పితే అంతే మరి?**

**రోడ్డుప్రక్కన భద్రత లేదు రక్షణ గోడ లేదు?**

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామము నుండి అవునూర్ వెళ్లే ప్రధాన రహదారినీ అనుకొని వున్న పురాతనబావి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారినీ అనుకొని ఉన్న ఈబావికి ఎలాంటి రక్షణ గోడ, భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం నిండుగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధానంగారాత్రివేళల్లో, వర్షాకాలంలో రోడ్డు స్పష్టంగా అగుపించని పరిస్థితిలో వుందని, వాహనాలు అదుపుతప్పి బావిలోపడే ప్రమాదము పొంచిఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మార్గం గుండా నిత్యం అనేక వాహనాల రాకపోకలు కొనసాగుతాయి. ఇప్పటికైనా



సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బావిచుట్టూ, ప్రమాదాలు జరగకుండా రక్షణగోడ, తగిన భద్రత చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికుల డిమాండ్ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈపురాతన బావి చుట్టూ వెంటనే రక్షణగోడ నిర్మించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తూకం వేశారు.. తరలింపు మరిచారు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలములోని ఓబులా పూర్ లో దాదాపు తూకం వేసిన వందల ధాన్యం బస్తాలు మిల్లుకు తరలించక నాలుగు రోజుల నుండి కేంద్రములోనే ఉన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తూకం వేసి మిల్లుకు తరలించిన ధాన్యం తరుగు పేర ట్రాక్టర్ లోడుకు 4 బస్తాలు కటింగ్ పెట్టడం బాధాకరమన్నారు. ఇల్లంతకుంట కేంద్రములో కూడా అదే పరిస్థితి నెలకొందని రైతులు వాపోయారు. కేంద్రాల్లోనే పేరుకుపోవడంతో అకాల వర్షాల భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం తరలింపుకు రవాణా సౌఖర్యం సరిగా లేక రోజుల తరబడి కేంద్రాల్లోనే బస్తాలు ఉండటంతో తరుగు ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు వాపోయారు. అధికారులు, నిర్వాహకుల నిర్లక్ష్యంతో రవాణా ప్రక్రియ మందగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులకు ఉపశమనం కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు.

## బాసర ఐ ఐ ఐ టి కి ఎంపికైన మండల విద్యార్థులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని ఆయా పాఠశాలల్లో పదిలో అత్యధిక మార్కులు పొందిన 24 మంది విద్యార్థులు బాసర ఐ ఐ ఐ టి కి ఎంపికైనట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం తెలిపారు. రేపాక పాఠశాల విద్యార్థి ఒకరు, పెద్దలింగాపూర్ లో ముగ్గురు, రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు 20 మంది ఎంపికయ్యారన్నారు. కృషి చేసిన ఉపాధ్యాయ బృంద ానికి, తల్లిద ండ్రులకు వి ద్యార్థులకు విద్యాధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇ.హెచ్.ఎస్. పేరుతో పెన్షన్ లో అప్రకటిత కోత సరికాదు.

**రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కందుకూరి దేవదాసు**

**మే 31 , ప్రభాతవార్త , హనుమకొండ టౌన్**

:ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు ఖరారు కాకముందే, జీవో విడుదల చేయకముందే ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల మే నెల వేతనం నుంచి బేసిక్ పే లో 1.5 శాతం కోత విధించడం సరికాదని, కట్ చేసిన వేతనం వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు డిమాండ్ చేశారు. ఉద్యోగుల, పెఅత్యుత్సాహంతో మే నెల వేతనం, పెన్షన్లలో కోత విధించడం సరికాదన్నారు.

## ఈ హెచ్ఎస్ కటింగ్ తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు, హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు కోతలు విధించడం సరికాదని టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షుడు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు, డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు అన్నారు. ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు. ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలన్నారు . ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి అన్నారు .

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి ర్యాలీ**

**మే 31, ప్రభాతవార్త , హనుమకొండ టౌన్:**

ధూమపానం మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ ) డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్లో అవగాహన సదస్సు, వివిధ రకాల పోస్టర్ల ప్రదర్శనతో పాటు హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులు, సినిమా హాళ్లు, మార్కెట్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం వల్ల చుట్టూ ఉన్నవారికి కూడా తీవ్ర ఆరోగ్య ప్రమాదం కలుగుతుందని, ఇది ప్రతి ఒక్కరూ గమనించాల్సి న విషయమని తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారికి సిగరెట్ మరియు ఇతర పొగాకు నియంత్రణ చట్టం ( సి ఓ టి పి ఏ) సెక్షన్ 4 ప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల పరిసరాల్లో 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిరోధించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు మరియు కమిటీ సభ్యుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ధూమపానం మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తులు మాత్రమే కాకుండా శరీరంలోని దాదాపు అన్ని అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచసోషల్ వర్కర్ నరేష్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు వాకర్స్ మరియు పలువురు సందర్శకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

## బాసర ఐ ఐ ఐ టి కి ఎంపికైన జ్ఞాన దీప్ విద్యార్థి...

**... ఎల్లారెడ్డిపేట మే 31, ప్రభాత వార్త**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామములోని జ్ఞాన దీప్ హై స్కూల్ కు చెందిన చల్ల శ్రీవర్ధన్ రెడ్డి బాసర ఐ ఐ ఐ టీ కి ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండంట్ మిట్టపల్లి లక్ష్మి నారాయణ తెలిపారు. పాఠశాలలో ఒలింపాయిడ్, ఐ ఐ టీ తరగతులు నిర్వహిస్తుండడం వలన జిల్లా, రాష్ట్ర, నేషనల్ స్థాయిలో జ్ఞాన దీప్ విద్యార్థులు ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ లో ఆడిటోరియంలో మాజీ రాష్ట్రపతి వెంకయ్యనయుడు, మంత్రి సీతక్క చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారని అన్నారు. కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థులు సాయిత్రిలోక్, శ్రీహర్ష, తేజస్విని, శ్రీనిధి, జె.శ్రీనిధి, నాగచైతన్య, శ్రీ చందన లు ట్రిపుల్ ఐటీ బాసర కి ఎంపిక అయినట్టు ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి పత్రిక ప్రకటనలో ఆదివారం తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసిన వెల్జీపూర్ గ్రామస్తులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కని మండలములోని వెల్జి పూర్ గ్రామస్తులు ఆదివారం కలిశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారముతో హైదరాబాద్ ఉన్న మంత్రిని కలిసి మండల సమస్యలను వివరించారు. తంగళ్ళపల్లి నుండి వెల్జిపురం రహీంఖాన్ పేట వరకు పి ఎం జి ఎస్ వై కింద మంజూరై ఏళ్లుగా పెండింగ్లో ఉన్న తారు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ నాయిని నవీన్, మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, వార్డు సభ్యుడు బొజ్జ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్, చిలువేరు స్వామి రెడ్డి, సోమిరెడ్డి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## హెల్త్ కార్డుల కోసం జీతంలో కోత విధించడం సరికాదు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: ఆరోగ్య కార్డులకు సంబంధించి అధికారికంగా ఎలాంటి కార్డులు జారీ కాకుండా నే ముందస్తుగానే ఆర్థిక శాఖ మే నెల జీతం లో కోతలు విధించడం టి పి టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దుమాల రమనాథ్ సరికాదన్నారు. విధివిధానాలను ప్రకటించకుండానే ఏ హాస్పిటల్స్ ఈ యొక్క స్కీం కింద వర్తిస్తాయో తెలుపకుండానే కోత విధించడం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశాఖ సంబంధించిన వెబ్సైట్లో ఉద్యోగుల వివరాలు కూడా పూర్తిగా నమోదు కాలేదని అన్నారు .భార్యాభర్తలు ఉద్యోగులైన పక్షంలో ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఇంతవరకు ఎలాంటి పూర్తిస్థాయి వివరణ అందుబాటులో ఉంచలేదని అన్నారు.

# ట్రిపుల్ ఐటీలో బీర్‌పూర్ మండల ప్రభంజనం

### ◗ ప్రభుత్వ పాఠశాలల నుండి 13 మంది విద్యార్థుల ఎంపిక

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో బీర్ పూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు ట్రిబుల్ ఐటీ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా సర్కారు బడుల ప్రతిభ కనబరుస్తూ ఒకే మండలం నుండి 13 మంది విద్యార్థులు ఎంపిక కావడం జిల్లాలోనే సంచలనంగా మారింది. శనివారం విడుదలైన ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సరికొత్త రికార్డు సృష్టించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలే కేరాఫ్ అడ్రస్ అని నిరూపిస్తూ.. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి ఏకంగా 13 మంది విద్యార్థులు ఐఐఐటీ సీట్లు సాధించి మండల కీర్తిని చాటారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తూ, ఉపాధ్యాయుల నిరంతర కృషి, పర్యవేక్షణతోనే ఈ ఘన విజయం సాధ్యమైందని సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు కలకోట నిహారిక, బట్టల శ్రీజ, కడారి అశ్విత్ ,జడ్పీహెచ్ఎస్ తుంగూర్ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు జి. మనశ్రీ, ఏ. సాత్విక, ఎం. సంపూర్తి, బి. రాజేందర్ ,జడ్పీహెచ్ఎస్ నర్సింహులపల్లి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జి. శ్రీనిధి యాదవ్, వి. మేదశ్రీ, బి. వైష్ణవి ,జడ్పీహెచ్ఎస్ కొల్వాయి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రిషిక, యు. మనోజ్, కే. యువచేతన్‌లు సీట్లు సాధించారు. మారుమూల మండలం అయిన బీర్పూర్ మండలం నుండి ఇంతటి భారీ సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐఐటీకి ఎంపిక కావడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా బీర్పూర్ మండల విద్యాధికారి సిరుప నాగభూషణం గారు మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విజేతలైన 13 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో




అందుతున్న నాణ్యమైన విద్యా విధానానికి, ఉపాధ్యాయుల అంకితభావానికి ఈ ఫలితాలే నిదర్శనమని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల నుండి మరిన్ని విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థుల ఈ విజయంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

## జగిత్యాల వార్త



## అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

### -ప్రముఖ కవయిత్రి అయిత అనిత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కళా, సాహిత్య రంగాల సేవలకు అందించే అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయాని ప్రముఖ కవయిత్రి అయిత అనిత అన్నారు. ఆది వారం స్థానిక విశ్వ గాయత్రి జ్ఞాన మందిరంలో శాతవాహన కళా స్రవంతి, అభినయ కళానికేతన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రముఖ రంగస్థల నటుడు స్వర్గీయ సిద్దార్థ స్రవంతి స్మారక అవార్డ్ ల కార్యక్రమంలో దాదాపు రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న 20 మందికి సిద్దార్థ స్రవంతి స్మారక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు మురళి మధు, శుభ ఆలపించిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. వై ఎస్ శర్మ, కొమురవెల్లి లక్ష్మీనారాయణ, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, న్యాయవాది సుబ్రహ్మణ్యం, వేణు ఆర్టిస్ట్, చారి, అశోక్ గుప్త, సంపత్ కుమార్, కొమురవెల్లి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### -జర్నలిస్టులు ప్రజా సేవకులు -ప్రభుత్వపరంగా సౌకర్యాలు కల్పిస్తాం

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్,మాజీ మంత్రులు జీవన్ రెడ్డి,కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జర్నలిస్టు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్లో ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జె (ఐజేయు)జగిత్యాల నూతన కార్యవర్గం పరిచయ, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పాత్రికేయులు అనినేటి సోషల్ మీడియా యుగంలో పాత్రికేయులు విలువలతో కూడిన జర్నలిజం చేయాలి. తప్పుడు ప్రచారం అరికట్టాలి అన్నారు. పాత్రికేయ మిత్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటా అన్నారుప్రెస్ మిత్రుల కోసం ప్రెస్ క్లబ్ కార్యాలయం స్థలం, నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేయటం జరిగింది అన్నారుజగిత్యాల ప్రజలు ఒక కుటుంబం గా భావించి పనులు చేస్తున్నా అన్నారుపాత్రికేయుల కు ఇళ్ల పట్టాల పంపిణీకి కృషి చేస్తా....గత ప్రభుత్వం లో సైతం ఇళ్ల పట్టాలు, డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు కు కృషి శేషం అన్నారుప్రభుత్వ సంక్షేమ పథకాల లో పాత్రికేయులకు ప్రాధాన్యం ఇచ్చాను అన్నారువిద్య ,ఆరోగ్య పరంగా నేను జగిత్యాల నియోజకవర్గ పరిధిలో పాత్రికేయులకు సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నానుప్రెస్ క్లబ్ భవనానికి అదనపు అంతస్తుకు నిధులు మంజూరు చేస్తున్నారు. గురుకులాల్లో పాత్రికేయుల పిల్లలకు ప్రాధాన్యం కల్పించే విదంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అని భద్రతతో గుర్తిన దైవంగా భావిస్తూ తమ విధులు నిర్వహిస్తున్నారని వారికి గత 25 సంవత్సరాల నుండి ఇంటి స్థలం రాకపోవడం ప్రభుత్వాలు ప్రజాప్రతిని లోపమేనని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు అక్కడే కార్డులతో పాటు వారి విద్యార్థులకు పాఠశాలలు 50 శాతం రాయితీలు ఇప్పించాలని అది ప్రజా ప్రతినిధుల ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ మంత్రి కొప్పులేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక ప్రయోసాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నారని వారికి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వల్లే వారికి అన్ని సౌకర్యాలు కల్పించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పేర్కొన్నారు. జగిత్యాల ఏఎంసి చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ మనవి చేస్తూ ఉంటారని ప్రవక్త పరంగా వారిని ఆదుకోవాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమస్యలను ప్రభుత్వం గుర్తించి ఇంటి స్థలాలతో పాటు విద్యార్థులకు పాఠశాలలతో 50శాతం రాయితీ కల్పించాలని పేర్కొన్నారు. జై చాలా జిల్లా డిసిసి అధ్యక్షులు ఘాజంగి నందయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు గత అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వాలు గుర్తించలేని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు గాని హెల్త్ కార్డులు గాని అక్కడ గాని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని త్వరలోనే వాటిని అందించడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు అందజేస్తూ ఆర్థికంగా ఆదుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సంవత్సరాల నుండి సమస్యల వలయంలో చిక్కుకొని తమ విధులు నిర్వహిస్తున్నారు తప్ప ఏ ప్రభుత్వాలు ఇంతవరకు వారిని ఆదుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ జగిత్యాల నూతన కార్యవర్గం అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి జగిత్యాల పట్టణంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని ఇప్పటికైనా ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం పాఠశాలలో రాయితీ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మృతి చెందిన విద్యార్థుల ప్రభుత్వపరంగా ప్రభుత్వ ఉద్యోగుల వలె ఆర్థిక సాయం చేయాలని పేర్కొన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ కందుకూరి చదివిస్తాం మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల వల్ల గుర్తించాలని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు కుల సంఘాల వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో పాటు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

**-క్రీడలతో ఉపాధి అవకాశాలు లభిస్తాయి**

**-ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి**

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:






కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో తెలంగాణ వ్యాయామ విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్షలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య వి. బాల కిష్టారెడ్డి ముఖ్య అతిథిగా, పాలమూరు వర్సిటీ మాజీ వీసీ ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్ విశిష్ట అతిథిగా, ఉన్నత విద్యా మండలి సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ అతిథిగా హాజరయ్యారు.బెలూన్లను గాలిలోకి ఎగరవేసి,100 మీటర్ల పరుగు పందెంతో ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాల కిష్టారెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం యువభారత్ గా ఉందని, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. వ్యాయామ విద్య ద్వారా కేవలం శారీరక, మానసిక ఆరోగ్యమే కాకుండా కోచ్‌లుగా, వ్యాయామ అధికారులుగా, క్రీడాకారులుగా మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని తెలిపారు.పాలమూరు వర్సిటీ మాజీ వీసీ ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్ మాట్లాడుతూవ్యాయామ విద్యతో క్రీడల్లోనే కాకుండా ఫిట్నెస్ తదితర రంగాలలో కూడా విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అనంతరం వీసీ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, వ్యాయామ విద్యకు ప్రస్తుతం సమాజంలో చాలా ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. వచ్చే ఏడాదికల్లా శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని, అలాగే స్పోర్ట్స్ గ్యాలరీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అనుభవజ్ఞులైన టెస్టర్లు, వివిధ వర్సిటీల వ్యాయామ అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులకు దేహదారుఢ్య, శారీరక పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్‌తెలిపారు.మొదటి రోజు పురుషుల విభాగంలో 100 మీటర్లు, 800 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించారు.బాస్కెట్‌బాల్, క్రికెట్ బాల్ త్రో, బ్యాడ్మింటన్, కబడ్డీ అంశాలలో అభ్యర్థుల నైపుణ్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓఎస్డీ టు వీసీ డాక్టర్ హరికాంత్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, ఆచార్య ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ దీప్తి, డాక్టర్ జగన్, డాక్టర్ సుధాకర్ రావు, ఆచార్య సునీల్ కుమార్, ఆచార్య దిలీప్, శాతవాహన పీడీ విజయ్ కుమార్, వివిధ విశ్వవిద్యాలయాల వ్యాయామ శిక్షకులు,అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి మండలానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**-మహిళలకు,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**-మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు**

తిమ్మాపూర్, ప్రభాత వార్త :





తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలానికి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు సూచించారు. తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బిజేపీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ జిల్లా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి మండలానికి ఒక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని మంజూరు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మహిళలు, యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మహిళలు సమాజంలో మరింత ముందంజలో నిలుస్తారని పేర్కొన్నారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు కూడా ఈ కేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. ప్రతి మండలంలో రెసిడెన్షియల్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి చేతివృత్తులు చేసే వారికి శిక్షణ, అవగాహన కల్పించాలని సూచించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్లో టెక్స్టైల్ పార్కు ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చిన ఆయన ప్రతి మండలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటరు ఏర్పాటు చేయాలని మరోసారి కోరారు. తెలుగు భాషకు మరింత ప్రాధాన్యం కల్పించాలని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పంపకవి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొల గాని శ్రీనివాస్ వైస్ మేయర్ సునీల్ రావు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చింతం శ్రీనివాస్ పెనుగొండ నాగేశ్వరరావు రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీ దాటిన బామ్మ

**-నాలుగు తరాలతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు**

మానకొండూర్, ప్రభాతవార్త :



పెద్దలకు నమస్కరించినప్పుడు నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో ఆరోగ్యంతో జీవించమని దీవిస్తారు. అంతేకాకుండా పూజా కార్యక్రమాలలో అయితే శతమానం భవతి శతాయు: పురుష శతేంద్రియే ఆయు సేంద్రియే ప్రతి తిష్టతి అంటూ పండితులు వేదమంత్రాలు సాక్షిగా దీవిస్తారు. అంటే నూరేళ్ళ జీవించమని అర్థం. అయితే మారిన జీవనవిధానం అలవాట్లతో ఇప్పుడు నూరేళ్ళ జీవించే వారు అరుదుగా మారుతున్నారు. మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన కొక్కిరాల లచ్చవ్వ 102 సంవత్సరాలలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా బామ్మ జన్మదిన వేడుకలను ఆదివారం కుటుంబ సభ్యులు గ్రాండ్ గా సెలబ్రేట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లచ్చవ్వకు ఆరుగురు కూతుర్లు, ఒక కుమారుడు. నాలుగు తరాల మనవళ్ళ మనవరాలు 70 మంది ఉన్నారు. బామ్మ జన్మదిన వేడుకలను మనవడు మనవరాలు కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శతాధిక వృద్ధురాలి లచ్చవ్వతో కేక్ కట్ కట్ చేయించి, వేడుకలను పండుగలా జరుపుకున్నారు. దీంతో ఆ కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది.



# కరీంనగర్ వార్త



## డిగ్రీ కొత్త కోర్సులు, సిలబస్‌పై అవగాహన సదస్సు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:




శాతవాహన విశ్వవిద్యాలయ అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో డిగ్రీ నూతన సిలబస్, కోర్సుల రూపకల్పనపై రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, రానున్న విద్యా సంవత్సరంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే పరిశ్రమల అనుసంధాన, ఇంటర్న్‌షిప్ ఆధారిత సరికొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. నౌక, విమానయాన, ఆరోగ్య రంగాలలో స్వయం ఉపాధి కల్పించేలా వీటిని డిజైన్ చేశామని, వీటికి సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఉన్నత విద్యా మండలి ఉచితంగా అందిస్తుందని స్పష్టం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ మల్టీ డిసిప్లినరీ కోర్సులు విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని, ఉపాధిని పెంచుతాయని, కొత్త కోర్సుల అమలుకు వర్సిటీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులతో చైర్మన్ బాలకిష్టారెడ్డి విస్తృత చర్చాగోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్,సీడీసీ డీన్ డాక్టర్ జాఫర్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్. రమాకాంత్, డాక్టర్ పద్మావతి, జిల్లా డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

**-అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్**

చిగురుమామిడి, ప్రభాత వార్త :







చిగురుమామిడి మండలం తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ (టీజీఎం ఎస్), ముల్కనూర్ విద్యార్థులు ఆర్జీయూకేటీ బాసర (ఐఐఐటీ) ప్రవేశాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.పాఠశాలకు చెందిన ఎ అశ్వంత్ రెడ్డి, బి సాత్విక్ రెడ్డి, కె శ్రీనికా రెడ్డిలు తమ ప్రతిభతో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్ జి యూ కే టి), బాసరలో ప్రవేశం పొందారు.ఈ విజయం విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనం. విద్యార్థుల ఈ ఘనత పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తూ, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్జిత్ కౌర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నా బ్లాక్‌మెయిల్ నిరుపిస్తావా..? మీ అక్రమ వసూళ్లు నేను నిరుపిస్తా..?

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి.. రాష్ట్ర నేత సవాల్... రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు.. సత్యనారయణపై ఫిర్యాదు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ దళితులకు అన్యాయం చేస్తున్నాడని, ఆయన వల్ల అనేక మంది దళితులు రోడ్డున పడ్డారని రాష్ట్ర టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ తిప్పారపు సంపతి ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసారు. ఈ మేరకు హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ దళితుడని ముసుగులో పార్టీ కోసం ఏళ్లతరబడి కష్టించిన పనిచేసిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఆయనకు నచ్చని వారిని మాల, మాదిగలను అణగదొక్కుతూ అన్యాయం చేసిన చరిత్ర సత్యనారయణకు ఉందన్నారు. గత వారం రోజుల క్రితం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే సత్యనారయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్టపడ్డ నాయకులకు పోస్టులు ఇవ్వలేదని, సాక్షాలతో ప్రెస్‌మీట్ పెట్టడం జరిగిందని తిప్పారపు సంపతి అన్నారు. నేను ప్రెస్‌మీట్ పెట్టిన తెల్లవారే సుమారు వందమందికిపైగా దళితులకు ఎమ్మెల్యే సత్యనారయణ అన్యాయం చేసారని, పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగిందని సంపత్ అన్నారు. ఎమ్మెల్యే సత్యనారయణ కాంగ్రెస్ పార్టీ నియమ, నిబంధనలను ఉల్లఘించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడ్డ తళితులకు పార్టీలో పదవులు ఇవ్వకుండా ఇతర పార్టీల నుండి వలసవచ్చిన వారికి పోస్టులు కట్టబెట్టారని తిప్పారపు సంపత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేసినట్లు సంపత్ వెల్లడించారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ నామాల, మాదిగలకు అన్యాయం చేయకుంటే.. ఇంత మంది ఎందుకు ధర్నా చేస్తున్నారో..? అని సంపత్ సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే తాను చేసిన తప్పును ఒప్పుకోకుండా తన చెంచాలుగా చలమాని అవుతున్న అనుచరవర్గంతో తిప్పారపు సంపత్ బ్లాక్‌మెయిలర్ అని ప్రెస్‌మీట్‌లు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణపై సంపత్ నిప్పులు చిరిగారు. నేను రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ, హుజురాబాద్ నియోజకవనరగంలో ఎవరినైతే బ్లాక్‌మెయిల్ చేసానో..? సాక్షాలతో వివరించాలని తిప్పారపు సంపత్ సమావేశంలో డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ, ఎమ్మార్వో పోస్టింగ్, ఎంపిడివో పోస్టింగ్, ఎస్సైలు, సిఐల పోస్టింగ్‌లు ఇప్పించడం కోసం గ్రానేట్, ఇసుక క్వారీల దగ్గర, ఎవరివరి దగ్గర ఎంతో మొత్తంలో తీసుకున్నాడో.. సాక్షాలతో నిరూపిస్తానని రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చైర్మన్ తిప్పారపు సంపత్ బహిరంగంగా సవాల్ విసిరాడు. ఎమ్మెల్యే సత్యనారయణ తాను వసూళ్లకు పాల్పడకపోతే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్న, నీ షాడో ఎమ్మెల్యే మురళిధర్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గంలో చేసునతన్న అరచకాలు మితిమీరి పోయాయని, దానికి కారణం నీ అండదండలేనని సంపత్ ఆరోపించారు. దళితునివై ఉండి దళితజాతిని అనగదొక్కుతున్నావని ఇప్పటికైన మీ వైఖరి మార్చాకోవాలని నా జాతి, మాల, మాధిగలకు ఎస్సి విభాగంలో రాష్ట్ర స్థాయి పదవులు ఇవ్వాలని తిప్పారపు సంపత్ డిమాండ్ చేసారు.



# హుజూరాబాద్ వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇల్లందకుంట, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీ రాముల పల్లె గ్రామ మాజీ సర్పంచ్ తిప్పరబోయిన మొగిలి తల్లి ఇటవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం గ్రామానికి వెళ్లి రూ 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, థాంసాని కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## జూన్ 2న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందే

-- హుజూరాబాద్ డిపోలో డిమాండ్స్ డే

ఎర్ర బ్యాడ్జీలతో కార్మికుల వినూత్న నిరసన



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఇచ్చిన పిలుపుమేరకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో కార్మికులు ఆదివారం డిమాండ్స్ డేను పెద్ద ఎత్తున నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిపో ఆవరణలో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ నిరసన గళాన్ని వినిపించారు. రాబోయే జూన్ 2వ తేదీన (తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా) ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి స్పష్టమైన, అధికారిక ప్రకటన వెలువరించాలని కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో రాత్రింబవళ్లు ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, బస్సు సర్వీసులకు ఏమాత్రం అంతరాయం ఏర్పడకుండా కార్మికులు తమ విధులకు హాజరవుతూనే.. ఛాతీపై ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం గమనార్హం. సంస్థను కాపాడుకుంటూనే తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్న తీరును వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు టీఎస్ సింగ్, భూసారపు తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, సిస్టం రమేష్, బుచ్చయ్య, సతీష్ తదితర ఆర్టీసీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ డిమాండ్ల సాధన పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## పోషక సమితి ఆద్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము నర్సింగాపూర్ గ్రామములో నీ హరిహర క్షేత్రం పోషక సమితి ట్రస్టు గ్రూప్ ఆధ్వర్యములో గ్రామములో గుర్తించిన నిరుపేద కుటుంబాల లోని వృద్ధులకు మూడు నెలల నిత్యావసర సరుకులు పంపిణీతో పాటు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్య సహాయ కార్యక్రమం ఆదివారం నిర్వహించబడింది. జిలా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రతిబకనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలందరికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# హుజురాబాద్‌లో యువతకు క్రీడా ప్రోత్సాహం

-- పుల్లప్ బార్ ప్రారంభం,

మిలిటరీ ఉద్యోగులకు సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం యువతను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. యువకుల్లో దేహదారుఢ్యం పెరగడానికి ఉపయోగపడే పుల్లప్ బార్ ను రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొన్ని రాజిరెడ్డి ప్రారంభించారు. అదే వేదికపై వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిలిటరీలో ఉద్యోగాలు పొందిన ఐదుగురు స్థానిక యువకులు వంశీ, అక్షయ్, పవన్, అరుణ్, వివేక్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన యువకులు మాట్లాడుతూ... హైస్కూల్ మైదానంలో ప్రతిరోజూ మిలటరీకి అవసరమైన వ్యాయామం, రన్నింగ్, ఇతర మెలకువలను రాజిరెడ్డి సార్ వద్ద నేర్చుకునే తాము కష్టపడి ఉద్యోగాలు సాధించామని కృతజ్ఞతలు తెలిపారు. వీరు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రాంతం క్రీడలకు, క్రీడాకారులకు పెట్టింది పేరని కొనియాడారు. క్రీడాకారుల కోసం తమ సొంత ఖర్చులతో పుల్లప్ బార్ ఏర్పాటు చేసిన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చింతకింది శ్రీనివాస్ రెడ్డి, ఎండి. మతిన్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎండి. మతిన్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ పీడీ కొన్ని రాజిరెడ్డి, సభ్యులు పలకల ఈశ్వర్ రెడ్డి, పాక సతీష్, వేల్పుల రత్నం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఐలయ్య, ఉప్పు శ్రీనివాస్ పటేల్, రాజు, సాయి కృష్ణ, ప్రకాష్, కొలిపాక శ్రీనివాస్, వేల్పుల ప్రభాకర్, ఆడెపు సురేందర్, హనుమంత చారి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మాధవ పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక మహాసభ



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజూరాబాద్ పట్టణంలోని గౌడ సంఘ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం మాధవ పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గతేడాదికి సంబంధించిన సంఘం వార్షిక ఆదాయ, వ్యయాల నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం, సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని నాయకులు సభ్యులకు సవివరంగా వివరించారు. భవిష్యత్తులో సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్షులు ముప్పు రాజు, మహాదేవ సంఘం అధ్యక్షులు తౌర్రి రవి, సమితి అధ్యక్షులు అజయ్, ఇతర సభ్యులు కార్తీక్, రాజు, నరేష్, ప్రవీణ్, శ్రావణ్, శ్రీనివాస్, అరుణ్, వెంకటేష్, చందర్, విష్ణుమూర్తి, రాజేంద్రప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని కుటుంబానికి అండగా నిలిచిన పిఆర్‌టియు

సంఘం రాష్ట్ర సంక్షేమ నిధి నుండి రూ.లక్ష ఆర్థిక సహాయంపెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలం రంగాపూర్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పి ఆర్ టి యు టిఎస్ సంఘ క్రీయాశీలక సభ్యుడు కల్వల శ్రీనివాస్ కుటుంబానికి సంఘం పి ఆర్ టి యు టి ఎస్ సంఘం అండగా నిలిచింది. ఇటీవల అకాల మరణం చెందిన కల్వల శ్రీనివాస్ కుటుంబానికి సంఘం తరపున చేయూతనందించారు. సంఘం రాష్ట్ర సంక్షేమ నిధి నుండి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు. మృతుని సతీమణి ధనలక్ష్మికి ఆదివారం ఈ చెక్కును అందించారు. కల్వల శ్రీనివాస్ సంఘానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు కృష్ణమూర్తి, కానిగంటి శ్రీనివాస్, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు



తిరుపతిలక్కర్స్ రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓల్లే శ్రీనివాస్, జిల్లా నాయకులు కాసార్ల శ్రీనివాస్, కజ్జం రాజు, దొమ్మటి రాజేందర్, కర్నె రాజు, తాళ్ల నరేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గిరి ప్రదక్షిణ

ప్రజా ప్రతినిధుల సమక్షంలో గిరి ప్రదక్షిణ భక్తులు భారీ రాక

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మూడో గిరి ప్రదక్షణ భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.గిరి ప్రదక్షణ అనంతరం పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ పులిహోర ప్రసాదం భక్తులకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జూలపల్లి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు, సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెకె యాదవ్,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్,తోట వెంకయ్య,బొజ్జ రాయమల్లు,గడ్డమీది



శ్రీనివాస్,సిపెల్లి గోపాలకృష్ణ,పసునూటి శ్రీనివాస్,సురేష్,ప్రసాద్, మహేష్,ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు,కృష్ణమాచార్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత న్యాయం చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల సంఘం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ కావటి సతీష్ యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




తెలంగాణ సాధన కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమ పథకాలను కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ కావటి సతీష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువకులు, కార్మికులు, కళాకారులు, పాత్రికేయులు వంటి అన్ని వర్గాల పాత్ర ఎంతో కీలకమని, అయితే రాష్ట్రం ఏర్పడ్డాక వారికి తగిన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం మరియు జూన్ 4న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించడం సానుకూల పరిణామమని ఆయన స్వాగతించారు. ఈ గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా, నిజమైన ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు కార్డులు, ఆరోగ్య మరియు ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధ్యయనం చేసి, తెలంగాణలో కూడా వర్తింపజేయాలని ఆయన సూచించారు.జూన్ 21న ఇందిరా పార్క్ వద్ద ఆత్మీయ సమ్మేళనంతెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపు మేరకు, జూన్ 21న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఖితెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంఖి నిర్వహిస్తున్నామని, దీనికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సతీష్ యాదవ్ కోరారు. రేపటి నుండి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, ఉద్యమకారులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొలుగూరి కమల్, అరె తిరుపతి, కొంకటి లింగమూర్తి, కటకం హర్షవర్ధన్, గంగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల వేతనంలో అప్రకటిత కోత సరికాదు :డిటిఎఫ్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ల మే నెల వేతనం నుంచి బేసిక్ పే లో 1.5శాతం కోత విధించడం సరికాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి ఆదివారం పేర్కొన్నారు.ఆరోగ్య భద్రతకు సంబందించిన విధి విధానాలు ఖరారు చేయక ముందే ప్రభుత్వం కోత విధించడం భావ్యం కాదన్నారు.ఉద్యోగుల ఆరోగ్య పథక అమలుకు సంబంధించి ఎంప్లాయ్ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశమై విధివిధానాలు ఖరారు చేయకుండానే కోత ఎలా విధిస్తారని ప్రశ్నించారు.వైద్య చికిత్స అందించే ఆసుపత్రుల లిస్టు ప్రకటించకుండానే,అందించే వైద్య సేవల గురించి స్పష్టత ఇవ్వకుండానే,భార్యాభర్తలు,పెన్షనర్ల వేతనాల నుండి మినహాయింపులు ఎలా చేయాలో ప్రకటించకుండానే, ఎవరిని సంప్రదించకుండానే, ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో మే నెల వేతనంలో కోత విధించడం సరికాదన్నారు. ఈనెల 31వ తేదీ వరకు హెల్త్ కార్డుల సమాచారము ఆన్లైన్లో నమోదు చేయాలని,రోజుకో సవరణతో గందరగోళం సృష్టిస్తూనే,ఇలా ఉన్నట్లుండి వేతన కోతను విధించడం ద్వారా ఉపాధ్యాయ,ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారన్నారు.కావున ఉద్యోగుల ఆరోగ్య పథకం విషయమై స్పష్టమైన విధివిధానాలు, మార్గదర్శకాలు ప్రకటించేంతవరకు ఉద్యోగుల వేతనాల్లో కోత విధించరాదని, కోత విధించిన మొత్తాన్ని వెంటనే వారి యొక్క ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు.

# పెద్దపల్లి వార్త

# యాగశాల ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర గోశాలలో ఆదివారం నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన యాగశాలను ఆయన ప్రారంభించారు.అనంతరం గోశాలలో గోసేవ నిర్వహించి కొంతసేపు గడిపారు. గోశాల నిర్వహణ, అక్కడి ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, గోశాల నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

అంతర్గామ్, ప్రభాతవార్త :



శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజలు పోలీసులకు సహకరించాలని రామగుండం సి. ఐ. కృష్ణ కుమార్ అన్నారు. ఆదివారం అంతర్గామ్ మండల పరిధిలోని కుందనపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఈ మేరకు మాట్లాడారు. ముందుగా సిబ్బంది తో కలిసి ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వాహన చోదకులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణ గా పెంచుతూ పిల్లల ప్రవర్తన పట్ల పర్యవేక్షణ ఉంచాలని పేర్కొన్నారు. పిల్లలు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేసి పోలీసులను సంప్రదించాలని కోరారు. సోషల్ మీడియా లో ఇతరుల మనోభావాలను దెబ్బతిసేలా పోస్టు లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమం లో స్థానిక అంతర్గామ్ ఎస్. ఐ.లు బోయ వెంకట స్వామి,లచ్చున్న, హెడ్ కానిస్టేబుల్లు అక్కపాక రవీందర్, సొగల శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది నాగరాజు,సంతోష్, మాధవి, విజయ లక్ష్మి, కుందనపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# గడప దాటిన గృహలక్ష్మి జీరో కరెంట్ బిల్లులు

**ఎండల తీవ్రతకు స్పీడు పెరిగిన మీటర్ల రీడింగ్**

**వచ్చే నెల కూడా బిల్లు షాక్ తప్పదు**

మల్యాల/ ప్రభాతవార్త

భానుడి భగభగ ఎండలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల లోపు గృహలక్ష్మి జీరో కరెంటు బిల్లులు గడప దాటేశాయి, గృహ వినియోగదారులకు ప్రభుత్వం కల్పించిన 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తే ఉచిత " జీరో" బిల్లు ఈ వేసవి ఎండలకు బిల్లుల మోత మోగుతుంది, 46 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతతోమండుతున్న ఎండల వల్ల ఇండ్లలో ఫ్యాన్లు, కూలర్లు నిరంతరం వాడకం పెరగడంతో అనేకమంది గృహ జ్యోతి వినియోగదారులకు ఈసారి అధిక వినియోగంతో కరెంటు మీటర్ల రీడింగ్ స్పీడు పెరిగి "జీరో" బిల్లు లిమిట్‌దాటి యూనిట్లు నమోదు కావడంతో నేరుగా వినియోగించిన యూనిట్లకు బిల్లులు నమోదయ్యాయి, దీంతో జీరో బిల్లు స్థానంలో యూనిట్లకు చార్జీలతో కలిపి వినియోగదారులకు బిల్లులు చెల్లించాలని నోటీసులు వెళ్లాయి, ఇదిలా ఉండగా, జీరో బిల్లు గడప దాటి యూనిట్ల చార్జీలతో విద్యుత్ శాఖ బిల్లులు జారీ చేయడంతో, వినియోగదారులు ఖంగు తింటున్నారు, తమకు ఫ్రీ కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వారు ఆందోళన చెందుతున్నారు, వేసవి ఎండలకు ఇండ్లల్లో కరెంటు వినియోగం అధికం కావడం వల్ల ఈనెల తో పాటు వచ్చే నెలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందని విద్యుత్ అధికారులు అంటున్నారు.



**మీటర్ రీడింగ్ పెరిగినందున బిల్లులు చెల్లించాల్సిందే**

**మల్యాల విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్**

ఈ విషయమై మల్యాల మండల కేంద్రంలోని విద్యుత్ అసిస్టెంట్ అకౌంటు ఆఫీసర్ గుండి రవీందర్ ను సంప్రదించగా, మల్యాల ఈఆర్వో పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి, గొల్లపల్లి మండలాలలోని 8 విద్యుత్ సెక్షన్లలో 41508 గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, 38179 కనెక్షన్లు మాత్రమే మే నెల లో గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయబడ్డాయని, జీరో బిల్లు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడిన 33 29 మంది వినియోగదారులకు చార్జీలతో బిల్లులు నమోదయ్యాయని తెలిపారు, జీరో బిల్లు లబ్ధిదారులు అధికంగా విద్యుత్ వాడటం వల్ల బిల్లులు రావడం జరుగుతుందని, రీడింగ్ అధికంగా నమోదైన సర్వీస్ కనెక్షన్ వినియోగదారులు కచ్చితంగా బిల్లు చెల్లించాల్సిందేనని అట్టి జాప్యం చేయకుండా బిల్లు అందజేసిన 14 రోజులలోగా చెల్లించాలని, లేనియెడల ఆలస్యపు అపరాధ రుసుముతో పాటు, కనెక్షన్ తొలగించబడుతుందని, అంతే కాకుండా బకాయి దారుల జాబితాలో చేరే అవకాశం ఉన్నందున, అట్టి వినియోగదారులు ఎటువంటి బకాయి లేకుండా వెంటనే తమ బిల్లులు చెల్లించాలని కోరారు, విద్యుత్ బకాయిలను లేకుండా వినియోగదారులు ఎన్పీడీసీఎల్ సంస్థకు సహకరించాలని ఆయన కోరారు,




## వడదెబ్బ తో ఆరేళ్ళ బాలుడి మృతి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణపరిధిలోని పదమూడో వార్డుకు చెందిన ఆరేళ్ళ చిన్నారి బాలుడు మరిమడ్ల నితీష్ శనివారం రాత్రి వడదెబ్బ తో మృతి చెందాడు. విరోచనాలు వాంటింగ్ తో అవస్థ పడుతున్న బాలుడిన్ని ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గంమధ్యలోనే మృతి చెందాడు. ఈ దుర్ఘటన ఆ పేద కుటుంబంలో పెనువిషాదం నేలకొంది. బాలుడి మృతి చెందిన విషయం తెలుసుకొని పదమూడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింహాచలం ప్రభాకర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఖర్చులు కింద రూ ఐదువేల ఆర్థిక సహాయం అందించారు. ఆకుటుంబానికి ధైర్యం కల్పించారు హమాలిఆపనిచేస్తు జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ కి చొప్పదండి పి ఎం శ్రీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు 5గురు ఎంపికయ్యారు. ఈ మేరకు 10వ తరగతి మార్కుల ఆధారంగా బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక చేస్తారు. అందులో భాగంగా చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు చెట్టిపెల్లి సింధుకు 10వ తరగతి ఫలితాల్లో 567 మార్కులు రాగా, అమెరిశెట్టి భవ్యశ్రీ కి 565 మార్కులు, రంగు లక్ష్మీప్రసన్న కు 565 మార్కులు, అడిగొప్పుల రక్షితకు 563 మార్కులు, భూమల్ల రక్షితకు 561 మార్కులు రావటం తో వీరిని బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక అయిన వారినిఈ ఐ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు యామ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## వడ దెబ్బతో చనిపోతే నాలుగు లక్షల పరిహారం ప్రభుత్వ నిబంధనల పరిధిలోకి వస్తేనే

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం వడదెబ్బను ప్రకృతి విపత్తుగా గుర్తించింది. వడదెబ్బతో మరణించిన వ్యక్తి కుటుంబానికి నాలుగు లక్షల పరిహారం ఇస్తుంది. ఇది గతంలో కేవలం 50,000 మాత్రమే ఉండేది. కానీ పరిహారం రావాలంటే ఈ ప్రభుత్వ నిబంధనలు కలిగి ఉండాల్సి ఉంటుంది. వడదెబ్బ తగిలి మరణిస్తే 24 గంటల్లో సమీప ఏరియాలోని పోలీస్ స్టేషన్కు వడదెబ్బతో చనిపోయారని ఫిర్యాదు చేస్తూ ఎఫ్ఐఆర్లో రాయించాలి. సంబంధిత మండల వీఆర్వో కు సమాచారం అందించి ఎమ్మార్వోకు సమాచారం ఇవ్వాలి. వైద్య శాఖలో ఏఎన్ఎం లేదా ఆశా వర్కర్ లేదా పిహెచ్ సి వైద్యులకు సమాచారం ఇవ్వాలి. అలాగే మగ దెబ్బ వల్లే మరణం సంభవించిందని నిర్ధారించడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలి. ప్రైవేటు ఆసుపత్రి రిపోర్టు చెల్లదు. పోస్టుమార్టం రిపోర్టులో కాజ్ ఆఫ్ డెత్, హిట్ స్ట్రోక్, సన్ స్ట్రోక్ అని స్పష్టంగా ఉండాలి. మూడు రకాల డాక్యుమెంట్లు అవసరం ఉంటుంది. గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ ధ్రువీకరించిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పొందిన రిపోర్టు, పోలీస్ స్టేషన్ నుంచి ఎఫ్ఐఆర్ కాపీ, మృతుడి ఆధార్ కార్డు, ఓటర్ ఐడి జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్, బ్యాంకు పాస్ బుక్, వారసత్వ ధ్రువీకరణ పత్రం, తహసిల్దార్ ఇచ్చే వడదెబ్బ మరణ ధ్రువీకరణ నివేదిక, వైద్యాధికారి ఇచ్చే రిపోర్టు ఉండాలి. దరఖాస్తును అన్ని డాక్యుమెంట్లతో తహసిల్దార్ ఆఫీసులో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తాసిల్దార్ విచారణ చేసి కలెక్టర్కు పంపుతాడు. కలెక్టర్ ఆమోదంతో ఎస్ డి ఆర్ ఎఫ్ నిధుల నుంచి 4 లక్షల రూపాయలు వారసుల బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తారు. ప్రభుత్వాన్ని బంధంలో భాగంగా వయసుతో సంబంధం లేదు. పిల్లలు పెద్దలు అందరికీ వర్తిస్తుంది. మరణించిన 30 రోజుల్లోపు దరఖాస్తు పెట్టడం మంచిది. ఆలస్యం అయితే అందుకు కారణం చెప్పాల్సి ఉంటుంది. ఇంట్లో, పొలంలో, రోడ్డుమీద ఎక్కడైనా సరే వడదెబ్బ వాళ్లే మరణించినట్లు రుజువు కావాలి. మందు, మత్తు సేవించి వడదెబ్బ తగిలి చనిపోతే పరిహారం రాదు. ఇది పోస్ట్ మార్టం లో తేలుతుంది. గుండె జబ్బు, షుగర్ ఉండి వడదెబ్బతో చనిపోతే వైద్యుల ప్రైమరీ కాజ్ హిట్ స్ట్రోక్ అని రాస్తే నే వస్తుంది. పోస్టుమార్టం చేయించకపోయినా, ఎఫ్ ఐ ఆర్ లో వడదెబ్బ అని రాయించకపోయినా, ప్రైవేట్ ఆసుపత్రిలో చనిపోయి వడదెబ్బ అని రుజువు చేయకపోయినా, మద్యం సేవించి ఉన్నట్టు రిపోర్టులో రావడం వల్ల పరిహారం రాదు. వడదెబ్బ తగిలి మరణిస్తే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు, 108 కి డయల్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తే అన్ని రకాలుగా మేలు జరిగే అవకాశం ఉంటుంది.

## ఎస్ ఎఫ్ ఐ చొప్పదండి మండల కమిటీ

చొప్పదండి,ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ చొప్పదండి మండలం నూతన కమిటీ ని జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ ఆదివారం చొప్పదండి లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ప్రకటించారు. నూతన మండల కార్యదర్శి గా మామిడిపల్లి మణికంఠ, మండల అధ్యక్షులుగా శివ నిఖిల్, మండల కార్యవర్గం సభ్యులు గా శంకర్, శివప్రసాద్, వినయ్, అరుణ్, అక్షయ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ భవిష్యత్ లో చొప్పదండి మండల కేంద్రం లో ఉన్న విద్యారంగ సమస్యల పైన నిరంతర ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, మణి, శివమణి, నవదీప్, ఆది వరుణ్, సందేశ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల గిరి ప్రదక్షిణతో పరవశించిన కొండగట్టు శిఖరాలు

**40 వేల మంది భక్తులతో కొండగట్టు గిరి ప్రదక్షణ**

**జై శ్రీరామ్ జై హనుమాన్ నామ స్మరణతో మారుమోగిన కొండలు**

మల్యాల ప్రభాత వార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఆదివారం శుక్ల పక్ష పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన 41వ గిరి ప్రదక్షణ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది, దీంతో కొండగట్టు అంజన్న కొండలు జైశ్రీరామ్,, జై హనుమాన్ నామస్మరణతో మారు మోగింది, సుమారు 40 వేల మంది భక్తులతో కొండగట్టు దిగువ స్టేజ్ వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద దర్శనం చేసుకుని అక్కడి నుండి గిరి ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు, ఉదయం 5 నుండి గిరిప్రదక్షిణ ప్రారంభం కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు కాలినడకన కొండపైకి చేరుకొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం పొందేందుకు గిరి ప్రదక్షిణ ఒక గొప్ప ఆధ్యాత్మిక సాధన నీ, సర్వగ్రహ దోషాలు శని పీడలు తొలగి భగవంతుని కృప లభిస్తుందన్నారు, రాబోయే గిరి ప్రదక్షిణలో భక్తులు స్వీట్ బాల్స్ తీసుకువచ్చి అడవుల్లో వేసి తద్వారా పండ్ల విత్తనాలు వ్యాపించి కోతులు ఇతర వన్యప్రాణులకు భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు తో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులు పండిత్ పరిషత్ జగిత్యాల అధ్యక్షులు వేల్పుల స్వామి జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు , శ్రీధర్ తిరుపతి గంగాధర్ పాల్గొన్నారు,

## కొండగట్టు ఆలయ ప్రధాన అర్చకుడు పదవీ విరమణ

మల్యాల ప్రభాతవార్త

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకుడు వకుళాభరణం రఘు ఆదివారం పదవి విరమణ పొందారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో అధికారులు అర్చకులు ఆధ్వర్యంలో రఘు కుటుంబ సభ్యులకు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక జరిపిన అనంతరం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఆలయంలో ప్రధాన అర్చకుడైన రఘు తన జీవితాన్ని స్వామివారి సేవలకు అంకితం చేసి భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంతోపాటు వేద సంప్రదాయాల పరిరక్షణకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు, ఆలయ ఈవో అంజన రెడ్డి, ఏ ఈ ఓ హరిహరనాథ్, సూపరిండెంట్లు సునీల్ చంద్రశేఖర్ అశోక్ ప్రధాన అర్చకులు రామకృష్ణ జితేందర్ ఉప ప్రధానార్చకులు చిరంజీవి మారుతి ప్రసాద్ చిన్న రాము ముఖ్య అర్చకులు లక్ష్మణ్ ప్రసాద్ అభిలాష్ తదితరులు రఘు సేవలను కొనియాడుతూ శాలువాలతో సన్మానించారు,



# కొండగట్టు గిరి ప్రదక్షణపై భక్తి గీతావిష్కరణ

బత్తిని శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో

ఆధ్యాత్మికవేత్త సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ

మల్యాల ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆదివారం నాటికి 41కి చేరింది, ప్రతి పౌర్ణమి సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తుంది, ఒకవైపు కొండగట్టుకు సాధారణ భక్తులు వేల సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివస్తుండగా, మరోవైపు ప్రతి పౌర్ణమి రోజు చేపడుతున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి అనుకూలమైన రీతిలో భక్తులు పాల్గొంటున్నారు, ఇదిలా ఉండగా, శ్రీ ఆంజనేయ స్వామి వారి మహిమను చాటి చెప్పే అద్భుతమైన కొండగట్టు గిరి ప్రదర్శన భక్తుల వీడియో తో కూడిన భక్తి గీతాన్ని స్వామివారి భక్తులను ఆకట్టుకునే విధంగా ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ దర్శకత్వం వహించి రూపొందించిన యూట్యూబ్ భక్తి గీతాన్ని ఆదివారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త స్వామి సురేష్ ఆత్మానంద్ మహారాజ్ భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు, ఈ భక్తి గీతాన్ని గేయ రచయిత గుర్రం సభను కుమార్ గౌడ్ రచించగా ఈ పాటను ఎస్కే మ్యూజిక్ తెలుగు యూ ట్యూబ్ ఛానల్‌లో విడుదల చేసినట్టు నిర్వాహకులు తెలిపారు, ఈ పాటలో అంజన్న భక్తుల హృదయాలను ఆకట్టుకునే విధంగా స్వామివారి మహిమ స్మరించుకుంటూ అంజన్న కృపకు పాత్రులు కావాలని స్వామివారి అపారమైన శక్తి వివరిస్తూ, భక్తులు స్వామివారి అనుగ్రహం పొందుటకు అంజన్న దర్శనం కు తరలిరావాలని కొండగట్టు ఆధ్యాత్మిక వైభవాన్ని చాటి చెప్పే విధంగా పాటలో రూపొందించినట్లు తెలిపారు,



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న పెద్దపల్లి కలెక్టర్

మల్యాల ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు, ఈ సందర్భంగా, ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి, ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు, కాగా, ఆలయ స్థానాచారి కపిందర్ వేద ఆశీర్వచనాలతో కలెక్టర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు, కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ మల్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు

## రవీందర్ రెడ్డిని సన్మానించిన కోరుకంటి

చొప్పదండి,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రామగుండం డిజిటల్ సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిని నియమించినందున ఆదివారం రవీందర్ రెడ్డి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ను కలవడంతో ఈ సందర్భంగా రవీందర్ రెడ్డిని కోరుకంటి చందర్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా



రామగుండం నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదును విస్తృతం చేయడంలో భాగంగా తమ వంతు సహకారం పూర్తిస్థాయిలో అందించాలని రవీందర్ రెడ్డి చందర్ ను కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును విస్తృతం చేసి రాష్ట్రంలో రామగుండం ను మొదటి స్థానంలో నిలపాలని చందర్ రవీందర్ రెడ్డిని కోరారు.

## ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భరోసా

-రూ.1.60 లక్షల ఆర్థిక సాయం అందజేత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ వీరబత్తిని శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భరోసా కల్పించింది. పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసాఖి పథకం కింద సేకరించిన 1,60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర, జిల్లా పట్టణ నాయకుల సమక్షంలో ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, విపత్కర పరిస్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలు రోడ్డున పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఖికుటుంబ భరోసాఖి పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబానికి అందించిన ఈ సాయం ఈ పథకం కింద 173వ విడత అని వారు పేర్కొన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తోటి కళాకారుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని, అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ ఈ పథకంలో చేరి దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంఘీభావంగా ఉంటూ ఒకరికొకరు తోడుగా నిలిచినప్పుడే వృత్తికి, వృత్తి కళాకారులకు గౌరవం దక్కుతుందని నాయకులు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**చందుర్తి / ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది, ఆలయంలో ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతిష్టాపన కార్యక్రమం తో పాటు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో పోచమ్మకు బోనాలు సమర్పించారు, పోచమ్మ బోనాల పండుగ వేడుకలతో గంగమ్మ జాతర వేడుక కార్యక్రమం ఆదివారం తో ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచి కట్కం మల్లేశం, గంగపుత్ర సంఘం నాయకులు పందిరి శ్రీనివాస్, పందిరి లచ్చయ్య, పల్లికొండ లచ్చయ్య, గవస్కర్, రాజేష్, రవి, అశోక్, పందిరి నర్సయ్య, తోపారపు నర్సయ్య , దత్తయ్య, సత్తయ్య, పోచయ్య తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఆర్మీ ఎంపికైన యువకుడికి సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

భారత ఆర్మీకి ఎంపికైన యువకుడిని యూత్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఆదివారం రాత్రి మండలంలోని మర్తనపేట గ్రామానికి చెందిన బోనాల అజయ్ ని చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు ప్రదీప్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ దేశానికి సేవ చేసే భాగ్యం అందరికీ లభించదని, దీనికి అజయ్ అదృష్టవంతుడు అని అన్నారు. అజయ్ నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని, దేశానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యూత్ సభ్యులు బోనాల పునీత్, కలకోట రవి, గొట్టిపర్తి ఆంజనేయులు, మరి పెల్లి పరుశురాములు, బోనాల వెంకటేష్, గోపి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

-సమస్యలు పరిష్కరించాలని ఎర్ర బ్యాడ్జీలు ధరించి

వేములవాడ ఆర్టీసీ డిపో ముందు కార్మికుల నిరసన



వేములవాడ టౌన్ ప్రభాత వార్త:

ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, ఇచ్చిన వాగ్దానాలను మరిచి ఉద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆర్టీసీ కార్మికులు ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టిన తరుణంలో ప్రభుత్వం చర్చల పేరిట ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మాట ఇచ్చిందని, రోజులు గడుస్తున్న కొద్ది ఇచ్చిన మాటను మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆర్టీసీ కార్మికులు కలిస్తే యూనియన్ ఏర్పాటు చేశాకే విలీనం మాటను ఎత్తాలని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## అగ్నివీర్‌కు ముగ్గురి ఎంపిక

తల్లిదండ్రుల కలలను సాకారం చేసిన యువకులు





కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురు యువకులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికై తమ కుటుంబాలకు, గ్రామాలకు గర్వకారణంగా నిలిచారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కంటే రాజు లక్ష్మి దంపతుల కుమారుడు కంటే గణేష్ అగ్నివీర్ జీడీ విభాగంలో ఎంపికయ్యాడు. అలాగే మర్తనపేట గ్రామానికి చెందిన రైతులు బోనాల కిషన్‌రజిత దంపతుల కుమారుడు బోనాల అజయ్ కష్టపడి చదివి తొలి ప్రయత్నంలోనే అగ్నివీర్ ఉద్యోగాన్ని సాధించి తల్లిదండ్రుల కలను నెరవేర్చాడు. మల్కాపేట గ్రామానికి చెందిన వంశీ అగ్నివీర్ టెక్నికల్ విభాగంలో ఎంపికై ప్రతిభ చాటాడు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఈ యువకులు కృషి, పట్టుదలతో ఉద్యోగాలు సాధించడం ఇతర యువతకు ఆదర్శంగా నిలిచింది. ముగ్గురు యువకులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో ఆయా గ్రామాల సర్పంచులు గ్యాదపాక దీప, బోయిని దేవరాజు, పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు లంబా రాజు యాదవ్, ఉపసర్పంచులు పునీత్, దేవయ్య, కాసార్ల పవిత్రతో పాటు గ్రామస్థులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

దుగ్గొండి, మే 31, ప్రభాతవార్త

వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మామునూరు నారాయణ(50) మేస్త్రీ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఎప్పటిలాగే ఆదివారం ఉదయం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో ఇంటి నిర్మాణ పనుల కోసం వెళ్లగా 10.30 సమయంలో వడదెబ్బతో అస్వస్థతకు గురయ్యాడు. ఆసుపత్రికి తరలించే లోపే నారాయణ మృతిచెందినట్లు స్థానికులు వెల్లడించారు.

# విద్యార్థులకు క్రీడా సంగీత విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:

విద్యార్థులకు మెరుగైన క్రీడా సంగీత విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాల పాఠశాల క్రీడా మైదానం సంగీత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం పరిశీలించారు. అనంతరం మంథని మున్సిపల్ పరిధిలోని రావులచెరువు, అయ్యగారి చెరువులను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహరి మాట్లాడుతూ గంగపురి ఎంపీపీ ఎస్ పాఠశాల క్రీడా మైదాన అభివృద్ధికి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. సంగీత పాఠశాలకు అవసరమైన రెన్యువేషన్ వర్క్స్ పూర్తిచేసి రాబోయే విద్యా సంవత్సరం నాటికి సంగీత



పాఠశాల ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రావులచెరువు, అయ్యగారి చెరువులను పరిశీలించిన కలెక్టర్, రావులచెరువు సమీపంలో ప్రజల రాకపోకలకు అనుకూలంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన రాజాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం రాజా పూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి మ్మ కొమురయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అతి సమీపంలో నిర్వహించే బ్లాస్టింగ్ వల్ల దుమ్ము ,ఇండ్లకి పగుళ్లు ఏర్పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. త్వరగా గ్రామాన్ని సేకరించి నష్టపరిహారం చెల్లించాలని, అంతేకాకుండా పునరావాస కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. గ్రామంలో టెంపరరీ నెంబర్లను కేటాయించిన ఇండ్లకు, ఎస్సారెస్పీ కెనాల్ కు ఆనుకుని ఇండ్లకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సింగరేణి సేకరిస్తున్న వ్యవసాయ భూమి కాకుండా ఇతర భూమికి పట్టాలు ఇప్పించాల్సిందిగా విన్నవించారు. అంతేకాకుండా గ్రామాన్ని సింగరేణి సంస్థ సేకరిస్తుందన్న ఒకే ఒక్క కారణంతో గ్రామానికి సంబంధించి అభివృద్ధి పథకాలను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాటేటి రవి, పుట్ట సంతోష్ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను బేషరతుగా అమలు చేయాలి

బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ధ్వజం

ముత్తారం, ప్రభాతవార్త:



ఎన్నికల హామీలను బేషరతుగా అమలు చేయాలని బీ ఆర్ ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల హామీలలో చేయూత పథకం కింద వికలాంగులకు 6,000 రూపాయలు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళా, గీత కార్మికులకు, చేనేత కార్మికులకు 4,000 రూపాయలు ఇస్తామని పెద్ద ఎత్తున హామీలు ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేయూత పథకంలో కేవలం 2 లక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పందంగా ఉందన్నారు. లబ్ధిదారులను కేవలం 2 లక్షల మందికే పరిమితం చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని, చేయూత పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చాలని బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆరోగ్య పథకంలో ఉద్యోగుల వాటాపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో ఉద్యోగుల మాటపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని పిఆర్టియు టిఎస్ పునర్నిర్మాణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఆరోగ్య పథకం ప్రవేశ పెట్టడం హర్షనీయమని, ఉద్యోగుల వాటా పట్ల పునరాలోచన చేయాలని ఆయన తెలిపారు. ఆరోగ్య పథకం అమలు విషయంలో సమస్యల గురించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని ఆయన తెలిపారు

# రామగిరిలో మంత్రులకు ఘన స్వాగతం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో

మంత్రులను శాలువాలతో ఘన సన్మానం



రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మరియు రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం నాగ పెల్లి వద్ద ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి నుండి మంథని నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు మరియు కాళేశ్వరం కు వెళ్తున్న సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గృహంలో మంత్రులు కొద్దిసేపు ఆగి తేనెటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తన కుటుంబ సమేతంగా మంత్రులను కలిసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచులు కొండవేన దివ్య సుధాకర్, చిందం మహేష్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఇల్లందుల సంజీవ్ ,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,నాయకులు ఎల్లే రామ్మూర్తి, కొండవేన ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**చెన్నూరావుపేట, మే 31, ప్రభాతవార్త**మండలంలోని జల్లి గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎంపిపి మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. గ్రామానికి చెందిన రాసమల్ల లచ్చమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి ఆమె మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉపసర్పంచ్ మేర్గు బాబు, బిఆర్ఎస్ నాయకులు బందం భాస్కర్, మేర్గు సంపత్, కొర్ర మోహన్, సముద్రాల బిక్షపతి తదితరులు ఉన్నారు.

మంథని వార్త

# అనారోగ్య బాధితుడికి 20 వేల ఆర్థిక సాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బుధవారంపేట గ్రామానికి చెందిన హమాలీ సంఘం అధ్యక్షులు కన్నూరి గట్టయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ మానవతా దృక్పథంతో స్పందించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఆదివారం బాధితుడికి రూ.20,000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చన్న పటేల్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గట్టయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆర్థిక సాయం అందుకున్న కన్నూరి గట్టయ్య బుచ్చన్న పటేల్ కు, అలాగే తమ సమస్యను గుర్తించి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్న బుచ్చన్న పటేల్ సేవా భావం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర, వార్డ్ సభ్యులు కన్నూరి రాకేష్, వార్డు సభ్యులు కన్నూరి శ్రావణ్, బావు స్వరూప కత్తరలేశ, జిల్లాల గట్టయ్య, మాటేటి శ్రీనివాస్, జలుపెల్లి దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

# సబ్బని సేవలు గణనీయం

-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటనరీ కాలనీకి చెందిన సబ్బని తిరుపతి సేవలు గణనీయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఆదివారం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆర్జీ3 డివిజన్ ఓసీపీ 2 ఉద్యోగి సబ్బని తిరుపతిరాధ పదవీ విరమణ మహోత్సవంలో మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 39 సంవత్సరాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలు పనిచేసి పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉన్నప్పటికీ, ఉద్యోగంలో ఇది తప్పదన్నారు. ఈ సందర్భంగా తిరుపతి సింగరేణి సంస్థకు చేసిన సేవలను పుట్ట మధూకర్ కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషాజీవితం సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ అనేది కొత్త జీవితానికి నాంది అని, సమాజ సేవలో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, దుబ్బక. సత్య రెడ్డి, మొల్మూరి శ్రీనివాస్, గౌతమ్ శంకరయ్య, చెల్కల జవహర్, బుద్దె ఉదయ్, తన్నీరు ప్రదీప్, పాలేటి రవి, ఇజ్జగిరి సంపత్, ముక్కెర. శంకర్ పాల్గొన్నారు.

# తుంగురులో 2008-09 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**-17 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన స్నేహం!**

**-గురువులకు ఘన సన్మానం..**

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగురు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల మధుర స్మృతులకు వేదికైంది. 20082009 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఏకమై ఖిఆత్మీయ సమ్మేళనంఖి పేరిట ఒక చోటికి చేరారు. దాదాపు 17 సంవత్సరాల తర్వాత, బాల్య స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయింది.ప్రస్తుతం సమాజంలో వేర్వేరు రంగాల్లో, విభిన్న హోదాల్లో స్థిరపడినప్పటికీ,నాటి అల్లరి పనులు, క్లాస్ రూమ్ ముచ్చట్లు, ఆటపాటలను గుర్తుచేసుకుంటూ మిత్రులంతా చిన్నపిల్లలుగా మారిపోయారు. ఒకరినొకరు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అప్పటి రోజున గుర్తు చేసుకుంటూ రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు. 17 ఏళ్ల కాలం ఒక్కసారిగా వెనక్కి వెళ్ళిందా అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టిన నాటి గురువులను మరిచిపోకుండా తమ కృతజ్ఞతను చాటుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను వేదికపై శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. విద్యార్థుల ఆత్మీయతకు



ఉపాధ్యాయులు సైతం ముగ్ధులయ్యారు. తమ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం చూసి గర్వంగా ఉందని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.గతంలో స్కూల్ రోజుల్లో లంచ్ బాక్సులు షేర్ చేసుకున్న రోజులను గుర్తుచేస్తూ మిత్రులంతా కలిసి సామూహిక విందులో పాల్గొన్నారు. అనంతరం సాంఘిక ఫోటోలు , గ్రూప్ ఫోటోలు, సెల్ఫీలతో సందడి చేశారు. ఈ రోజంతా తమ జీవితంలో ఎప్పటికీ నిలిచిపోయే ఒక మధుర జ్ఞాపకమని పూర్వ విద్యార్థులు ఆనందంగా వ్యక్తపరిచారు. ఇలాంటి రోజులు మళ్లీ మళ్లీ రావాలని వీలైనన్నిసార్లు చిన్నప్పుడు చదువుకున్న బాల్య స్నేహితులు కలుసుకోవడం ద్వారా గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందమైన జీవితాన్ని గడుపుతామని తెలియజేశారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన ఎత్తేమాద్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ మీర్జా ఫజల్ ఉల్లా బేగ్ ఇటీవలే హైద్రాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో నసీమ్ ఆరిఫీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆదివారం టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నజీమ్, సులేమాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంటలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఎక్స్‌రే స్క్రీనింగ్ శిబిరం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



రేణికుంట గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఛాతీ ఎక్స్ రే స్క్రీనింగ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. శిబిరంలో సుమారు 70 మంది గ్రామస్తులకు ఛాతీ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం పట్ల సర్పంచ్ ఎలుక ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు వైద్యురాలు డాక్టర్ జవేరియా ఇమ్రోజ్, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు,ఎలుక విజయలక్ష్మి, శ్వేత, కర్ర అరుణ పద్మ,టీబీ సూపర్వైజర్ సదయ్య, టీబీ ముక్త్ భారత్ అభియాన్ బృందము గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వరి కోయలు ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదు

ధర్మపురి,ప్రభాతవార్త:

వరి కోతలు అనంతరం రైతులు తమ పొలాల్లోని వరి కోయలను ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదని ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, వాటిని కాల్చే సమయంలో ఇతరుల పొలాల్లోని పంటలకు అంటుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులకు శ్వాసకోస సమస్యలు ఏర్పడతాయని, వరి కోయలను కాల్చడంతో అనేక నష్టాలు సంభవిస్తాయని ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చిన సమయంలో ఇతరుల పంటకు నష్టం వాటిలితే పంట అవశేషాలు కాల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ప్రకటనలో ఆయన హెచ్చరించారు.

# కిసాన్ బిడ్డ జవాన్‌గా ఎంపిక

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రైతు కంతుల ఏళ్ళం యాదమ్మ దంపతుల కుమారుడు కాంతుల అజయ్ ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ లో ట్రేడ్ మెన్ గా ఎంపిక అయ్యాడు.అజయ్ ఎంపిక పట్ల తన తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ హెచ్‌ఎస్ కటింగ్ తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ఉద్యోగుల ఆరోగ్య పథకం విది. విధానాలు ఖరారు కాలేదు, హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు కోతలు విధించడం సరి కాదని టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షుడు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు, డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు అన్నారు. ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5శాతం కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు.ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలన్నారు . ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి అన్నారు .

# ధర్మపురి వార్త

## యశ్వంతరావు పేటలో ముదిరాజ్ సంఘ నూతన కమిటీ ఎన్నిక

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలలోని యశ్వంతరావు పేట గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజున గ్రామంలోని ముదిరాజ్ కుల పెద్దలందరూ కలిసి సంఘ అభివృద్ధి, భవిష్యత్తు కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించి ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులుగా మెడవేణి శ్రీకాంత్, లింగయ్య ,పంబాల శేఖర్, వెంకయ్య ,పంబాల ఎల్లయ్య లను క ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చేనెల 11న పెద్దమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం అని తెలిపారు.ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తానాని అన్నారు. గ్రామంలో పెద్దమ్మ బోనాల పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలని అందుకు కుల బంధువు లందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గీతాశ్రమంలో గాయత్రి యజ్ఞం

ధర్మపురి,ప్రభాతవార్త.

పౌర్ణమి పర్వదినం సందర్భంగా ధర్మపురి మండలం,తీగల ధర్మారం



గ్రామంలోని శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఆదివారం గాయత్రి యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు.అలాగే వర్షాలు సకాలంలో కురవాలని, పంటలు బాగా పండాలని వరుణ యజ్ఞం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు యజ్ఞంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఆశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, స్థానిక నాయకులు వేముల మల్లేశం,వేముల సుధాకర్ రెడ్డి, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త:

జ్యేష్ట శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆదివారం దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కనిపించింది. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.



# గోదావరి పుష్కరాల నాటికి భారీ స్థాయిలో ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తాం

- మహిళలకు రూ.310 కోట్లకు పైగా జీరో టికెట్లు జారీ చేశాం
- త్వరలో పెద్దపల్లి బస్ డిపో ప్రారంభం
- మంత్రి పొన్నం ప్రభాకర్

మంథని ప్రభాతవార్త:

మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత



మెరుగుపడతాయని గోదావరి పుష్కరాల నాటికి రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని బస్టాండ్‌లో రూ.93 లక్షల వ్యయంతో చేపట్టనున్న అదనపు ప్లాట్‌ఫారాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణ కోసం ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిందని, కుంభమేళాను తలపించే స్థాయిలో పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కోట్లాది మంది భక్తులు పుష్కరాలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామం నుంచి పుష్కర క్షేత్రాలకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు బస్టాండ్లను ఆధునికీకరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన తరహాలోనే పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతామని తెలిపారు. గత పదేళ్లలో కొత్త బస్సుల కొనుగోలు, నియామకాలు, డిపోల ఏర్పాటు వంటి అంశాలను విస్మరించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టిందన్నారు. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు, డిపోల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు దాదాపు రూ.310 కోట్ల జీరో టికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తుండగా, బస్సులు దాదాపు 35 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించే దిశగా బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. కార్మికులు అపోహలు నమ్మవద్దని మంత్రి సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని బస్టాండ్‌లో రెండు అదనపు ప్లాట్‌ఫారాల నిర్మాణానికి రూ.74 లక్షలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం బస్టాండ్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధిలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటు త్వరలోనే సాకారం కానుందని, మంథని బస్టాండ్ ఆధునికీకరణతో పాటు పెద్దపల్లి బస్ డిపోను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రవాణా శాఖ మంత్రి, ఇతర మంత్రులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం కార్మిక ప్రతినిధులతో చర్చించి ఆర్టీసీ విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ సలహా కమిటీ సభ్యుడు శశి భూషణ్ కాచే, ఆర్టీఏ సభ్యుడు మంథని సురేష్, శ్రీనివాస్ ,రీజనల్ కరీంనగర్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్.యం.(ఎం) మల్లేశం, డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్డీఓ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

- పట్టించుకోని విద్యుత్ అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా రహదారిలో ఉన్న మూల మలుపు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల రాత్రి సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. మలుపు తిరిగే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొనే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తగిన రక్షణ కంచె లేకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో విద్యుత్ లీకేజీలు సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు, పశువులు వాహనదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా ప్రతిరోజూ తాడిచర్ల ఖమ్మపల్లి సీతంపేట ధర్మారం గ్రామల వాహనదారులు విద్యార్థులు, రైతులు ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఇప్పటికే పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షి త ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగాక చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమ్మ బైలెల్లినాదో.. ఎల్లవ్వ తల్లి బైలెల్లినాదో...

-అంబరానంటిన ఎల్లమ్మ తల్లి బోనాలు..

-ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో తెలంగాణ రాష్ట్రం అంటేనే.. సనాతన సాంప్రదాయాలకు.. అధ్యాత్మిక సంపదకు నాటి నుండి నేటి వరకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్నది. అలాంటిది కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ముక్కోటి దేవతల అలయాలు నిత్యపూజలు అందుకుంటున్నాయి. జైష్ఠమాసం కావడంతో నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో నిత్యం ఎదో ఒక గ్రామంలో ఎల్లమ్మ తల్లి పట్నాలు, పోచమ్మ బోనాలు డప్పు చప్పుళ్ల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో శిశసత్తుల పూనకాల మధ్య పల్లెల్లో అంబరాన్నంటే సంబరాలు దర్శనమిస్తున్నాయి. శనివారం రాత్రి హుజురాబాద్ మండలంలోని ఇప్పల్ నర్సింగపూర్, దమ్మక్కపేట గ్రామాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి పట్నాలు గత ఐదు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. చివరి రోజు శనివారం కావడంతో రాత్రి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, పలువురు వార్డు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా హాజరై ఎల్లమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు గ్రామాలలో మహిళలు, పిల్లలు నూతన వస్త్రాలు ధరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో తమ ఇండ్ల నుండి గుంపులు గుంపులుగా తరలివచ్చి డప్పుచప్పుళ్లు, మేళాతాళాల మధ్య డిజె సౌండ్ సిస్టం భక్తిపాటాలతో శివసత్తులు తలపై బోనాలు పెట్టి నృత్యాలు చేసారు. గ్రామంలో పంబాల వారి సాంప్రదాయ వాయిద్యం వారి ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ఎల్లమ్మతల్లి బోనాలలో గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు మహిళలు, ఇంటి ఒకటి, రెండు బోనాల చొప్పున తలపై పెట్టుకుని గరుడ దీపాలు వెలిగించుకుని ఓడిబియ్యం పోసుకుని పసుపు కుంకుమలు, దీప, దూప నైవేద్యాలతో అమ్మవారి గుళ్లకు బయలుదేరారు. అమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి తమ కోర్కెలు తీర్చాలంటూ కొంగుబంగారం ముట్టచెప్పుతు శరణువేడుకున్నారు.

# వేములవాడ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయానికి ఎదురుగా జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రుల సహకారంతో పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.150 కోట్లతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, అందులో భాగంగా ఆలయం ముందు నుండి బ్రిడ్జి వరకు రూ.6.50 కోట్ల వ్యయంతో 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. పట్టణ సౌందర్యీకరణలో భాగంగా రూ.2.60 కోట్లతో బ్యూటిఫికేషన్ పనులు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ప్రత్యేక మొక్కలు నాటడం



జరుగుతుందని, రూ.35 కోట్లతో అన్నదాన సత్రం పనులు, రూ.6 కోట్లతో బీమేశ్వర ఆలయ ఆధునీకరణ పనులు నిరంతరాయంగా సాగుతున్నాయని వివరించారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్వాసితులకు షట్టర్ల నిర్మాణం కూడా త్వరలోనే పూర్తవుతుందని ఆయన భరోసా ఇచ్చారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్తయ్యే వరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని, వేములవాడను మౌలిక సదుపాయాలతో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**జమ్మికుంట పట్టణంలోని విద్యోద పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక శంకరానందన్ గార్డెన్ లో అపూర్వ సమ్మేళనము నిర్వహించారు. పదవ తరగతి గదులలో చేసినటువంటి చిలిపి చేష్టలు ,అల్లరి పనులు, ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను వారు గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల వేషధారణతో పాఠశాలకు లేటుగా రావడం, విద్యార్థిని ప్రశ్నలు అడగడం, ఉపాధ్యాయులు దండించిన తీరు కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నతులుగా ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఉపాధ్యాయులను శాలువలతో



ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టు కున్నాయి. పాఠశాల కరెస్పాండంట్ యెబూషి ఆర్యన్ కౌశిక్, ప్రధానోపాధ్యాయులు యెబూషి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ ఏబూషి శ్రీనివాస్, మిడిదొడ్డి సమ్మయ్య, మర్రి అవినాష్, వెంకటేశ్వర్లు, మిల్కురి లక్ష్మి నారాయణ, రామూర్తి, చంద్రమౌళి, మధుసూదన్, రాజశేఖర్, పూర్వ విద్యార్థులు డాక్టర్ ఊడుగుల సురేష్, బిట్ల రమేష్, శీలం మమత, పోనగంటి రవికుమార్, భవాని, ఆకుల సతీష్, జి శ్రీనివాస్, మంజుల, రమేష్, పోనగంటి సతీష్, కిషన్, మహిపాల్, రాములు, స్వప్న, సుప్రజ, శైలజ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## క్యూ లైన్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు**

**గోదావరిలో బోటింగ్ చేస్తూ లోతైన ప్రాంతాలపై ఎస్పీ హెచ్చరికలు**

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆదివారం కాళేశ్వరానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లలోని భక్తులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పర్యవేక్షి ంచారు. పుష్కర ఘాట్, త్రివేణి సంగమం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్వయంగా డ్రోన్ సహాయంతో పరిస్థితిని పర్యవేక్షి ంచి భక్తుల సంఖ్యను అంచనా వేశారు. భక్తుల వాహనాలకు ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. అలాగే ఎస్పీ బోటింగ్ నిర్వహించి భక్తులు నదిలో



లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భక్తులు సురక్షి తంగా పుష్కర స్నానాలు ఆచరించేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ అవసరమైన సూచనలు అందించడం జరిగింది.

## నేడు కాటారంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

**కాటారం, మే 31, ప్రభాతవార్త**

కాటారం డివిజన్ పరిధిలోని పలు మండలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు సోమవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక బి.ఎల్.ఎమ్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార సాంకేతిక (ఐటీ ) శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులకు స్వహస్తాలతో మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కాటారం డివిజన్ పరిధిలోని కింది గ్రామ పంచాయతీల లబ్ధిదారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని అధికారులు కోరారు. కాటారం, గుండ్రాతపల్లి, విలాసాగర్, గంగారం, జాదరవ్ పేట, నస్తురుపల్లి, చిదివేపల్లి, ఆదివారంపేట, ధర్మసాగర్ గ్రామాల వారు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

# అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం

**పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన**

**రూ.30కోట్లను మింగేసిండ్లు**

**కాళేశ్వర ఆలయ ప్రతిష్టను**

**దిగజార్చుతున్న దుద్దిళ్ల దంపతులు**

**40లక్షల భక్తుల అంచనాతో**

**చిరువ్యాపారులకు నష్టం చేస్తుండ్లు**

**గోదావరి పుష్కరాల్లోనైనా దోపిడి**

**లేకుండా ఈ ప్రాంత ప్రతిష్ట**

**పెంచాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే**

**పుట్ట మధూకర్**

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మహదేవ్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ దోరణి అవలంబించారో అదే దోరణి అంత్యపుష్కరాల్లో అవలంబించారని అన్నారు. ఆది పుష్కరాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఖర్చు చేసిన దానిని ఆర్‌టీఐ ద్వారా ఎంత ఖర్చు చేసిండ్లు దేనికి ఖర్చు చేసిండ్లని అడిగితే కనీసం లెక్కలు చూపించడం లేదని, దేవాదాయ శాఖ ఎంత డబ్బు వెచ్చిందని




అడిగితే చూపించకుండా సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఉన్నాయని వివరాలు చెప్పకూడదంటున్నారన్నారు. ఆలయ ఆస్తులు ఎన్ని ఉన్నయి డబ్బులు ఎంత ఉందన్నది చెప్పకూడదని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌లో ఉంది కానీ చేసిన ఖర్చు చెప్పకూడదని ఎక్కడ లేదన్నారు. ఆడిట్ లేని దబ్బును ఎక్కువగా నొక్కేయవచ్చన్నదే వారి ఆలోచన అని ఆయన అన్నారు. ఈనాడు మంత్రి సతీమణి శైలజారామయ్యర్ దేవాదాయ శాఖ కమీషనర్‌గా ఉండి ఇక్కడ డబ్బు ఏవిధంగా నొక్కేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా కనబడుతుందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసునని, అయినా రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి అడిట్ ఉండదని అడిగినా చెప్పరన్నారు. అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని, గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకు భక్తులు రాక ఐదుశాతం కూడా వ్యాపారం జరుగలేదని తలలు పట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరు కూడా ఆర్థికంగా బలపడకుండా ఆర్థికంగా క్షీ ణించిపోయే పనులు చేస్తున్నారని ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. అంత్య పుష్కరాల్లో విఐపీలకు కల్పించిన సౌకర్యాలు సామాన్యులకు కల్పించలేదని, తెప్పోత్స వం, హారతీ కార్యక్రమాలు చేస్తున్నారని, అయితే ఎవరైనా విఐపీ వస్తున్నారంటే సామాన్యులు గంటల తరబడి వేచి చూడాల్సి న పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వీఐపీలపై చూపించిన శ్రద్ద సామన్యులకు చూపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, మొదటి రోజే మంథని బస్టాండ్‌లో హైదరాబాద్‌నుంచి వచ్చిన భక్తులకు బస్‌సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారని ఆయన గుర్తు చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని, సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని, ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్లు పనులు కాలేదన్నారు. బార్యాభర్తలు కాళేశ్వరంను ఏటీఎంలా మార్చుకునివేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని, ఓట్లు వస్తే నోట్ల సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే వాళ్లు ఇన్‌ఫర్మేషన్ ఎందుకు ఇస్తలేదని, తాను స్వయంగా ఆర్‌టీఐ పెట్టిన జవాబు ఇవ్వడం లేదన్నారు. అయితే వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నయని అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు దోపిడి ఆపాలని, ప్రజల కోసం ఈ ప్రాంత ప్రతిష్ట, కాళేశ్వర ఆలయ ప్రసిద్ది పెంచడానికి పని చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మట్టిలో పుట్టి ఈ ప్రాంతంతో సంబంధం ఉంది కనుకనే ఈ ప్రాంతం, ఇక్కడ ఆలయాలు బాగుండాలని అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ఉన్నామని అన్నారు. 40ఏండ్లు దుద్దిళ్ల కుటుంబానికి అధికారం ఇచ్చామని, ఆలయాలను అభివృద్ధి చేయాల్సి న కులంలో పుట్టిన మీరు ఆలయాలను నిర్వీర్యం చేయడం దౌర్భగ్యమన్నారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, సౌజన్య రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సింగరేణి సంస్థ ఇకనైనా మారేనా?

**కాగ్ నివేదికతో వెలుగులోకి వచ్చిన లోపాలు..**

**సంస్కరణల దిశగా అడుగులు పడతాయా?**

**డీజిల్ దుర్వినియోగం నుంచి రవాణా అక్రమాల వరకు వేల కోట్ల ప్రశ్నలు**

**గోదావరిఖని, ప్రభాత వార్త:**

దేశంలోనే అత్యంత ప్రతిష్మాత్మక బొగ్గు ఉత్పత్తి సంస్థలలో ఒకటైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) పనితీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) చేసిన తాజా వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. సంస్థలో డీజిల్ వినియోగం, బొగ్గు రవాణా, కాంట్రాక్టుల నిర్వహణ, కార్మిక సంక్షేమ నిధుల వసూళ్లలో చోటుచేసుకున్న లోపాలను కాగ్ ఎత్తిచూపడంతో,"సింగరేణి సంస్థ ఇకనైనా మారేనా?" అనే ప్రశ్న ఉద్యోగులు, కార్మిక సంఘాలు, ప్రజల్లో వ్యక్తమవుతోంది.ఒకప్పుడు క్రమశిక్షణ, పారదర్శకతకు మారుపేరుగా నిలిచిన సింగరేణి, ఇటీవలి కాలంలో ఆర్థిక నిర్వహణకు సంబంధించిన పలు విమర్శలను ఎదుర్కొంటోంది. ఇప్పుడు కాగ్ నివేదిక ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చినట్లైంది.

### డీజిల్ వినియోగంలో భారీ వ్యయం

ఓవర్ బర్డన్ రిమూవల్ (ఓబీఆర్) పనులకు సంబంధించిన కాంట్రాక్టుల్లో డీజిల్ వినియోగంపై సరైన శాస్త్రీయ ప్రణాళికలు లేకపోవడం వల్ల రూ.251.05 కోట్ల మేర ప్రజాధనం వృథా అయినట్లు కాగ్ పేర్కొంది. గనుల నిర్వహణలో యంత్రాల పనితీరు, అవసరమైన ఇంధన పరిమాణం, ఉత్పాదకత వంటి అంశాలపై ఖచ్చితమైన అంచనాలు లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఈ నష్టం సంభవించినట్లు నివేదిక సూచిస్తోంది.సంస్థలో అంతర్గత పర్యవేక్షణ వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తే ఇలాంటి పరిస్థితులు తలెత్తేవి కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### బొగ్గు రవాణాలో వేల కోట్ల వివాదం

కాగ్ నివేదికలో అత్యంత ఆందోళన కలిగించిన అంశం బొగ్గు రవాణాకు సంబంధించినది. రవాణా ఛార్జీల లెక్కల్లో లోపాలు, ఒప్పందాల అమలులో నిరక్ష ్యం కారణంగా రూ.1,078 కోట్ల మేర అదనపు రవాణా ఛార్జీలు చెల్లించాల్సి వచ్చినట్లు నివేదిక పేర్కొంది.అంతేకాకుండా నిర్వహణపరమైన లోపాల వల్ల మరో రూ.25 కోట్ల నష్టం కూడా సంస్థకు వాటిల్లినట్లు వెల్లడించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన బొగ్గు రంగంలో ఇలాంటి లోపాలు చోటుచేసుకోవడం సింగరేణి ప్రతిష్ఠను దెబ్బతీసే అంశంగా మారింది.

### ఒప్పందాల పర్యవేక్షణ ఎక్కడ?

వివిధ కాంట్రాక్టుల అమలుపై సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల సంస్థపై అదనంగా రూ.74 కోట్ల భారం పడినట్లు కాగ్ గుర్తించింది. కాంట్రాక్టు నిబంధనల అమలు, పనుల నాణ్యత, వ్యయ నియంత్రణ వంటి అంశాల్లో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందని నివేదిక పరోక్షంగా సూచిస్తోంది.

### కార్మిక సంక్షేమ నిధులపైనా ప్రశ్నలు

కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సెస్ నిధుల రికవరీలో కూడా సంస్థ వైఫల్యం చెందిందని కాగ్ పేర్కొంది. సుమారు రూ.311 కోట్ల మేర వసూలు చేయాల్సి న నిధులు రికవరీ కాకపోవడం పరిపాలనా లోపాలకు నిదర్శనంగా నిలుస్తోంది.కార్మిక సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న సంస్థలోనే ఈ పరిస్థితి తలెత్తడం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

### మార్పు దిశగా అడుగులు పడతాయా?

కాగ్ నివేదికలో ప్రస్తావించిన అంశాలు కేవలం లెక్కల లోపాలే కాదు, సంస్థలోని విధానపరమైన బలహీనతలను కూడా బయటపెట్టాయి. ప్రజాధనం వినియోగంలో మరింత పారదర్శకత, కాంట్రాక్టుల నిర్వహణలో జవాబుదారీతనం, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు తీసుకురావాల్సి న అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.అయితే గతంలోనూ అనేక ఆడిట్ అభ్యంతరాలు వచ్చినప్పటికీ వాటిపై తీసుకున్న చర్యల ఫలితాలు పూర్తిస్థాయిలో కనిపించలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజా కాగ్ నివేదికను సింగరేణి యాజమాన్యం ఎంత సీరియస్‌గా తీసుకుంటుందన్నది కీలకంగా మారింది.

### కార్మికులు, ప్రజల్లో ఒకటే ప్రశ్న

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించే సింగరేణిలో వెలుగుచూసిన ఈ లోపాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? ఆర్థిక క్రమశిక్షణను పునరుద్ధరించే చర్యలు చేపడతారా? లేక ఈ నివేదిక కూడా గత నివేదికల్లాగే ఫైళ్లకే పరిమితమవుతుందా?కాగ్ నివేదిక అనంతరం ఇప్పుడు కార్మికులు, ప్రజలు, విశ్లేషకులందరిలోనూ వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే... సింగరేణి సంస్థ ఇకనైనా మారేనా?"